కథానిక

స్త్రీ హృదయం

"శ్యాంబాబు"

రాజారామ్

ధనం-రూపం-ఆరోగ్యం సంపూర్ణంగా ప్రసాదించాడు నాకు భగవంతుడు చిన్నప్పుడేమి కష్టాలు పడ్డానో గాని ఎం ఏ బి యస్ పరీక్ష ప్యాసయి ప్రాక్టీసు పెట్టాను ఈ నాలుగేళ్లలోనే చాలధనం ప్రోగుచేసాను నా భార్య రాధ నిజంగా రాధే ఆమె అసాధారణ రూప లావణ్యాలూ-ఆమె తెలివితేటలు చూచి నేనన్ని విధాలా అదృష్టవంతుణ్నని పొంగిపోతూ ఉంటాను అందచందాలు గల్గి-అనుకూలవతియయిన భార్య ఉంటే పురుషుడికి వేరే స్వర్గంతో పనేమిటి? వినోదాలతో-విలాసాలతో మా కాపురం-మా జీవితం హాయిగా-ఆనందంగా నడుస్తోంది

నారాయణరావు మా జ్ఞాతివర్గంలోనివాడు, వరసకు అన్న అవుతాడు వయస్సు నలభైలోపుగా ఉంటుంది ఏదో మొక్కుందని తిరుపతి యాత్ర చేసుకొని పెళ్లాం బిడ్డలతో మాచి వెడదామని మా యింటికి వచ్చాడు నారాయణరావు తండ్రి పరోపకారజీవి ఇతరులకోసం తన ఆస్తి అంతా పాడుచేసుకొన్నాడు నారాయణరావు పల్లెటూరులో స్కూలుమాస్టరీ చేస్తూ కష్టంగా రోజులు గడుపుతున్నాడు అతని భార్య అన్నపూర్ణ ముప్పది యేళ్ల వయస్సుది సంతానవంతురాలు నా రాధ అంత సౌందర్యవతి కాకపోయినా సుందరి అనే చెప్పవచ్చు సంతానవతి అయినా ఎరుగనివాళ్లు ఆమెను చూస్తే ఇరవై యేళ్లుంటాయని సంతానవంతురాలు కాదని అనుకుంటారు మాటల తీరులో-పనిపాటలలో ఎవ్వరికీ కష్టం లేకుండా ప్రవర్తించే స్వభావం కలది వీళ్ల కుటుంబం మా యింటికి ఎప్పుడూ రాలేదింతకుముందు ఇప్పుడు రావడం నాకూ-రాధకూ ఎంతో ఆనందం కల్గించింది నా సంపాదనా-నా భోగమూ నా బంధువులకి చూపించాలనీ-వారిచేత స్తుతింపబడాలనీ నా ఉద్దేశ్యం. రాకరాక వచ్చారు పదిరోజులుంటేనే వెళ్లడానికి వీలులేదని నేనూ రాధా పట్టుపట్టాము తనకు సెలవు లేదని యీసారి వచ్చి పదరోజులుంటామని అన్నారు గాని మా బలవంతం మీద చివరకు ఆగిపోయారు తనకు మాత్రం ఉండడానికి వీలులేదని నాల్గురోజులలో తిరిగి వచ్చి తన కుటుంబాన్ని తీసుకు వెడతానని చెప్పి నారాయణరావు మరునాడే వెళ్లిపోయాడు అన్నపూర్ణను చూచి రాధ ఎంతో సంతోషించింది

రెండు రోజులైంది అన్నపూర్ణను చూడగానే నా నైజగుణం ప్రకోపించింది కాని ఆమె అగ్నిహోత్రం వంటిదనీ-పవిత్రురాలనీ మా బంధుజాలమంతా చెప్పుకుంటారు నిజంగా ఇటువంటిదాన్నే పరీక్షించి చూడాలని నా కనిపించింది. విలువ కుదరక-నల్గురికీ ఎల్ల యిపోతుందేమోనన్న భయంచేత యిష్టపడదు గాని లేకపోతే ఆడది అన్నింటికీ సిద్ధపడుతుందని నా యూహ కాని ఆమెను, చుట్టం చూపుగా వచ్చిన ఇల్లాలును అవమానించడం పాప మనుకొన్నాను చూద్దాం వీలుకొద్దీ అని నిశ్చయించుకొన్నాను

యీ ఉన్న నాలుగు రోజుల్లో ఆమెతో ఎక్కువ చనువుగా-వేళాకోళాలు చేస్తూ మాట్లాడుతూ ఉండడం-మధ్యమధ్య మాట్లాడుతూ-మాట్లాడుతూ ఆమె భుజంమీద చెయ్యి వేస్తూ ఉండడం-ఆమె చెయ్యి నా చేతులలో పెట్టుకొని గట్టిగా అదుముతూ వుండడం ఆమె వస్తుంటే ఎదురుగా వెళ్లి ఆమె శరీరానికి నా శరీరాన్ని తగిలించడం-ఇల్లాగే ఎన్నో చేస్తున్నాను ఆమె నా యీ పనులకు కోపగించడం కాని చిరాకు పడడంగాని లేదు ఇది కనిపెట్టి ఆమె నాకు స్వాధీనం అయి తీరుతుందని నిశ్చయించుకొన్నాను

హాలులో అన్నపూర్ణ-పిల్లలు వేరువేరు మంచాలమీద పడుకొనేవారు నేను రాత్రుళ్లు ప్రొద్దుపోయి వచ్చినప్పుడు అన్నపూర్ణే వీధి తలుపు తియ్యడం-నాకు భోజనం వడ్డించడం చేసేది ఇతరుల ఇంటికి వచ్చినప్పుడు వారికి తనవల్ల ఏ విధమైన కష్టం కలిగించకుండా ప్రవర్తించడం ఆమె స్వభావమని నేను గ్రహించాను

రాధ చేసే ఇంటి పనులన్నీ ఆమే చేసేది తన పిల్లల సంరక్షణ-మా దంపతులకు నొప్పి కలుగకుండా నడుచుకోవడం ఇవన్నీ చూస్తే నాకు-నాకంటె రాధకే ఆమెమీద ఎంతో ఆదరం కలిగింది ఇటువంటివాళ్లు ఎన్నాళ్లున్నా ఉన్నట్టే ఉండదని మేము అనుకొన్నాము

ఆ వేళ బాగా మబ్బుపట్టి వర్షం కురుస్తోంది అందుచేత సాయంకాలం నేను వీధిలోకి వెళ్లనే లేదు భోజనం చేసి చలిగా ఉండడంచేత వెళ్లి పడుకొన్నాను రెండు గంటల రాత్రివేళ నాకు మెలకువ వచ్చింది ఇంకా వాన వస్తోందా చూద్దామని లేచాను రాధ శాలువా ముసుగులో గుర్రు పెడుతూ హాయిగా నిద్రిస్తోంది

హాలులోకి వచ్చాను కిటికీ తీసి చూచాను ఆకాశం అంతా చీకటిగా మబ్బులతో-మెరుపులతో నిండి ఉంది వానతుంపర పడుతూ ఉంది కిటికీ మూసి హాలులో అన్నపూర్ణ పడుకొన్న మంచం కేసి చూచాను కొంచెం దూరంగా వేరువేరు మంచాలమీద పిల్లలు పడుకొన్నారు లాంతరులోనుంచి కొంచెం వెలుతురు ప్రసరిస్తోంది ఇదివరలో నాలో నిక్షిప్తమైయున్న భావన ఉద్రేకించింది మెల్లగా అన్నపూర్ణ మంచం దగ్గరకు వెళ్లాను ఎందుకైనా మంచిదని లాంతరు తగ్గించివేశాను అన్నపూర్ణమంచంమీద కూర్చున్నాను ఆమె అవయవాలన్నీ మెల్లిగా స్పృశించాను నిద్రపోతూ ఉన్న ఆమె కొంచెం కదిలింది నేను కంగారుగా లేచి నిలబడ్డాను అయిదు నిముషాలయిన తర్వాత మళ్లీ మంచంమీద కూర్చుని యీసారి ఆమె బుగ్గలూ, వక్షోజాలు వణకుతూ ఉన్న చేతులతో కొంచెం గట్టిగా అదిమాను ఆమెముఖంమీద నా ముఖం పెట్టి ఆమె ప్రక్కగా చెయి వేసి గట్టిగా ముద్దు పెట్టుకొన్నాను ఆమె ఉలికిపడి కళ్లు తెరచి చూసింది నేను కదలలేదు మెల్లిగా ఎవరు! తప్పు వెళ్లు అని అంది మందస్వరంతో "నేను" అని యీసారి గట్టిగా నా రొమ్ముకు అనుకొన్నాను. లేవబోయింది లేవనీయలేదు తడబడుతూ ఉన్న మాటలతో "తప్పు-వెళ్లు-రాధ చూస్తుంది" అని అంది ఆమె నిద్రపోతోంది, భయంలేదు తప్పదని ఇంక ఆమె అనుమతికోసం నేను నిరీక్షించలేదు ఆమె కూడా మరేమీ అనలేదు మరే అడ్డూ చెయ్యలేదు కావలసిన ఆనందం అనుభవించి గర్వంతో నా గదిలోకి వెళ్లి పడుకొన్నాను రాధ ఎప్పటిలాగ మైమరచి నిద్రపోతూ ఉంది స్త్రీవిషయంలో నా భావం సత్యమేననీ-పవిత్రశీలం గల కాంత ఇంతలో తేలికలో బడడం చూస్తే-వీలు కుదరనంతసేపు అంతా పవిత్రమేయేమో అని దృఢీకరించుకొన్నాను ప్రతి రోజూ యిల్లాగే ఆనందంతో-హాయిగా రాత్రులు గడుపుతున్నాను రాధతో మాత్రం యీ విషయంలో ఏమీ చెప్పలేదు చెప్పినా నాకేమీ నష్టం లేదు గాని రాధ దృష్టిలో అన్నపూర్ణ గౌరవం ఎందుకు తగ్గించాలా అని నేను చెప్పలేదు

అన్నపూర్ణ

తిరుపతినుంచి యీ ఊరు వచ్చాము రాజారాం-రాధ మమ్ములని చాలా గౌరవం చేశారు అంత సంపాదిస్తున్నా ఏ మాత్రం గర్వం లేకుండా రాజారాం మమ్ముల నెంతో ప్రేమగా బంధువాత్సల్యంతో గౌరవించాడు రాధకూడా మేము రావడం చూసి అపరిమిత సంతోషం పొందింది ధనవంతులికి బీదవాళ్లపై అసహ్యం అని అంటారు అందులో పేదవాళ్లయిన బంధువులని చూస్తే-నిరసనగా-నీచంగా తలుస్తారని నా ఊహ కాని ఇక్కడ వీరి ప్రవర్తనా-ఆదర మర్యాదలూ నా కాశ్చర్యం కలుగ జేసాయి మొదట్లో ఒకపూటో రెండు పూటలో ఉండి తిరిగి వెళ్లిపోదా మనుకొన్నాము కాని రాధ-"అక్కయ్యా రాక రాక వచ్చారు, పది రోజులుంటేనేగాని వెళ్లనియ్య మని అంత ఆప్యాయంగా అంటూ ఉంటే నా కెంతో ఆనందం కలిగింది మేము రాగానే కాఫీ ఫలహారాలు తెచ్చిపెట్టింది క్రొత్తగా కొన్న రేడియో పెట్టి పాటలు వినిపించింది తన సంసారం-తన భర్త సంపాదనా-తనవిలువగల బట్టలూ-నగలూ-గృహాలంకారాలూ అన్నీ చూపించింది నీ కేమమ్మా? అదృష్టవంతురాలవు అన్నాను ఆ రాత్రి పెందరాళే ఆమె వంట చేసింది నేను చేద్దామని సిద్ధపడ్డాను. ఒప్పుకుందికాదు మనస్సు విప్పి ఆమె మాట్లాడుతూ ఉంటే-రాధకు నామీద ఎంత ప్రేమో అని అనుకొని ఉప్పొంగిపోయింది నా మనస్సు

భోజనాలయ్యాయి ఆ మాటా యీ మాటా చెప్పుకొన్న తర్వాత మా ఆయన-రాజా-రేపు వెళ్తాము ఇంటికి అన్నారు

ఆ మాటమీద రాధ-"అల్లా వీల్లేదు పదిరోజులుంటేనేగాని మా అక్కయ్యను పిల్లలను పంప"మంది

"కాదు రాధా! మళ్లీ వస్తాము గాదూ! బంధువులైన తర్వాత రానే రామా ఇంక అని నేనన్నాను

"కాదమ్మా వదినా, ఇన్నాళ్లయింది ఇక్కడ కాపురం పెట్టి, మీ రొక్కసారేనా వచ్చారా? ఏదో తిరుపతి ప్రయాణం అంటూ వచ్చింది గనుక వచ్చారు సరే వెళ్లవచ్చు పదిరోజులైన తర్వాత ఇంతకూ మేము పరాయివాళ్ల మేమీ కాదు అంత తిండి పెట్టలేనివాళ్లమూ కాదు" అన్నాడు రాజు

"అందుకోసమని కాదురా! నాకు సెలవు లేదు పోనీ నే నొక్కడినే వెడదామంటే నాకు భోజనం దొరకదు అది చిన్న పల్లెటూరు నేను వంటచేసుకోలేను అంతేగాని "అని ఏదో అనబోతున్నారు మా ఆయన-ఆ మాటమీద నేను వారి మనస్సులకు కష్టం లేకుండా చేద్దామని-"సరే అల్లాగే లెండి ఆగుతాము" అని అన్నాను ఆ ప్రస్తావన అంతటితో ఆపు చెయ్యాలని

హాలులో అందరికీ వేరువేరుగా మంచాలు-పరుపులూ-దిండ్లు వానకాలంచలి అవ్వడంచేత శాలువాలు అమర్చబడి యున్నాయి

"ఏమంటావు ప్రయాణం మాట? ఇంటికి వచ్చిన బంధువుల్ని ఉండమనక సరే వెళ్లండి అంటారా! మనవీలు-మన ఇబ్బంది చూచుకో వద్దా" అన్నారు

"నిజమేకాని మనల నింత గౌరవంచేస్తూ నాల్గురోజు లుండమంటూంటే వెళ్లిపోవడం మోటుగా ఉంటుందేమో" అన్నాను

"అవును ఉండవలసినదేగాని నాకు సెలవు లేదుగదా నేనూ ఇక్కడ కూర్చొని యుండడానికి వెడదామంటే నా భోజనం ఆ వూళ్లో హోటల్సు లేవని నీవూ ఎరుగుదువు వండుకు తిందామంటే అందులో నే నెంత ప్రవీణుడినో నీ వెరుగనిది కాదు వెళ్లితేనే బాగుంటుంది" అన్నారు.

"మీకు ఒకచోటికి రావడం అంటే—పెళ్లాంబిడ్డల్ని పంపడమంటే పెద్దగండం ఎప్పుడూ ఆ సంసారం - ఆ తీరని గొడవలూ అంతే ఏదో నాల్గురోజు లెక్కడో సుఖిద్దామంటే - దానికి ప్రాప్తం ఉండొద్దూ" అన్నాను కొంచెం నిరసనభావంతో

"అవును ప్రాప్తం ఉండాలి-కష్టం-సుఖం—మంచి చెడ్డా అన్నీ ప్రాప్తంబట్టే లభిస్తాయి వేదాంతం కబురు లున్నాయి"

మీరెన్ని చెప్పండి వాళ్లమనస్సు చివుక్కుమనేలాగ ఇవాళే వెళ్ళిపోవడం నా కిష్టం లేదు వాళ్ల గౌరవంకోస మనేనా ఏదో నాల్గురోజులు మీరు శ్రమయినా పడండి నేను మాత్రం రాను" అన్నాను నా యీమాటమీద వారేమీ మాటలాడలేదు.

వారికోసం అమర్చియుంచిన మంచంమీద పోయి పడుకొన్నారు ఇంత కష్టంగా మాట్లాడితేనేగాని ఆయన వినరు నా యీమాట వారికి కష్టం కలిగించిందని నే నెరుగుదును ఆయన వండుకుని తినలేరనీ నే నెరుగుదును అయినా యీ దంపతుల మనస్సుకు కష్టం కలిగించకూడదనే నా యూహ మగవాళ్ళ కేమి తెలుసు? ఇటువంటి విషయాల్లో ఆడదే పూనుకొని ప్రవర్తించాలని నా తలంపు అందుకనే వారి నంత కష్టంగా మాట్లాడాను

ఉదయాన్నే లేచి తనకు సెలవు లేదని వెళ్లి వస్తానని రాజారాంతో - రాధతోనూ చెప్పి వెళ్లిపోయారు నాతో చెప్పలేదు ఆయనకు క్షణక్షణానికీ కోపం వస్తూ ఉంటుందనీ - కోపం వచ్చినప్పుడు నాతో మాట్లాడరనీ నే నెరుగుదును మేము రాత్రి మాట్లాడుకొని పోట్లాడియుంటామని రాధా - మొగుడూ అనుకొన్నారు

రాధకు నేనంటే ఎంతో భక్తి ప్రేమ తమ భాగ్యం - దాని ఆడంబరం - నా మీద ఒలకబోస్తూ ఇట్టి ఆనందం నీకు లేదుగదా అన్నట్లు అంటూ - వెలిబిస్తూ - ఊరిస్తూ ఉన్నట్లు మాట్లాడుతూ ఉండేది అంతలోనే చంటిపిల్లలాగ - వట్టి అమాయకురాలులాగ - స్వచ్ఛప్రేమతో - నిర్మలమైన హృదయంతో మాట్లాడుతూ ఉండేది ఇది ఆమె స్వభావమేననీ - నన్నుడికించడం గాదనీ తెలుసుకొన్నాను ఆమెలో కపటంగాని - స్వాతిశయంగాని నాకు కనపడలేదు అల్లా తోస్తే నేనొక్క నిముసంకూడా అక్కడ ఉండేదాన్ని కాదు

"ఏమమ్మా! సాయంకాలం ఆ వీధిలో గానసభలు నీవూ మీ చెల్లెలూ వెడతారా" అన్నాడు ఒకరోజు మధ్యాహ్నం రాజారాం ఆ మాట మీద రాధ అందుకుని - ఆ పాటకురాలిని తెగ పొగిడింది "వినితీరాలి అటువంటి పాట అని వెడదామక్కయ్యా" అని అంది, సరే చూచి వద్దాములే అనుకొన్నాము

రెండు రోజులునుంచి రాజారాం నాతో ఎక్కువగా వేళాకోళంగా మాట్లాడడం మొదలుపెట్టాడు దగ్గరవచ్చి నన్ను కావలసి తగులుతూ ఉండడం - తన పెళ్లాం పగలు నిద్రపోతూవుంటే, పిల్లి పాలు త్రాగివేస్తూ ఉంటే ఇల్లా రావమ్మా అని నా చెయ్యి పట్టుకొని బరబరా లాగుకువెడుతూ ఉండడం, నా భుజంమీద చెయివేస్తూ ఉండడం, నా పిల్లలని ఎత్తుకొని నా చంక కందివ్వడం, చెయ్యడం మొదలుపెట్టాడు. ఇది నాకు కొంచెం ఆశ్చర్యం - భయం కలగజేసింది - ఓహో! ఏమీ చెడ్డతలంపుకాని లేదు గదా అని ఆలోచింపసాగాను పోనీ రాధతో చెప్పితే - ఏమమ్మోయ్ - ఆయన అంత తుంటరి అనుకొన్నావా అని రాద్ధం అంటే? నిలువునా చావవలసిందే - సరే చూద్దాం అనుకొని నేను కూడా తగిన జాగ్రత్తలోనే ఉండడం మొదలుపెట్టాను

గానసభకు వెడదామని అంతా సిద్ధమవుతున్నాము సరిగా ఆ సమయానికి మా ఆయన ప్రత్యక్షమయ్యారు వారిని చూడగానే నా మనస్సు ఎందుచేతనోగాని జల్లుమంది నిజంగా పదేపదే ఆయన రావడం నాకు కష్టంగానే ఉంది లోపలే అణచుకొని దగ్గరకువెళ్లి "మంచి

(16 వ పేజీ చూడుడు)

ప్రకారం ఊహించుకొని పూర్తిచేసుకోడానికి విడిచిపెడతాడు

అతని పనిఅల్లా ఒక ప్రశ్నను చక్కగా సరిగా చిత్రించి విడవడం, దాని జవాబుతో అతనికి పనిలేదు వ్యాసం - ఇది ఆంగ్లలలో **Bacon** దగ్గరనుంచి **Lamb** వరకు వైభవంగా నడచింది కర్త తన ఇష్టాలను మధురంగా ప్రకటించడానికి వ్యాసం ఉపకరిస్తుంది సంభాషణా విధానం, ఒక వ్యక్తిని సృజించి అతని ముఖాన విమర్శలు చేయడం - మొదలయిన పద్ధతులలో వ్యాసరచన ఆహ్లాదకరం ఔతుంది

నవలను వ్రాయడానికి ఎటువంటి వస్తువైనా ఉపకరిస్తుంది చెప్పేవిధానం పాఠకుణ్ణి వశపరుచుకోవాలె

Everything is in the telling. A good novelist can make a good story out of almost anything

ఇంతకూ కవికి లోకాన్ని ఆనందసముద్రంలో విహరింపజేయడమే పరమలక్ష్యం కనక, అందుకోసం అత డెన్ని త్రోవలైనా తొక్కవచ్చు ప్రధానాంశాన్ని మరవకుండా అది రసం—

నారసింహలేహ్యము

బంగారు చేర్చబడినది మేహము, ఏక్కాక, విశతువ, శుక్లనష్టమును హరించి బలమును కాంతిని వీర్య వృద్ధిని కలిగించు వరప్రసాదము—

20 తు॥ డబ్బి రు 3-4-0 పోస్టేజి 10 అ

పి సి ఏ & కంపెని పెరిడేపి-నెల్లూరు జిల్లా

బ్రాంచి 7 సీను మొదలి వీధి, మద్రాసు

స్త్రీ హృదయం

(11-వ పేజీ తరువాయి)

నీళ్లు కావాలా" అన్నాను ముక్తసరిగా కాని గానసభకు వెళ్లడం పడదేమో అని దిగులుగా మాత్రం లేకపోలేదు. ఆయనేమీ మాట్లాడలేదు అక్కడే ఓక కుర్చీమీద కూర్చున్నారు

"ఈ వీధిలోనే ఎక్కడో గానసభట"వెళ్లివస్తామన్నాను "ఓ నీ ఆనందం, నీ యిష్టం అన్నారు మెల్లగా అంతే నేనూ పిల్లలూ రాధా గానసభకు బయలుదేరాము ఆయనని రమ్మనలేదు ఆయన వస్తానని అనలేదు రాత్రి పదిగంటలకు కచేరి అయిపోయింది అంతా లేచాము రాజారాం మమ్మలని కలుసుకొన్నాడు అక్కడ రాధ మొగుడితో - "బావగారు వచ్చారు అక్కయ్యను పిల్లలను తీసుకొనివెళ్ల డానికేమో" అంది ఆ మాట వినేసరికి అంతవరకూ ఉత్సాహంగా ఉండేమనిషి - మౌనంగా ఊరుకొన్నాడు మాతోనే నడిచివస్తున్నాడు వీధిలో బాగా చీకటిగా ఉంది నా ప్రక్కనే నడుస్తూ నా వీపు - నా పిరుదులు - నా భుజం నొక్కుతున్నాడు గట్టిగా ఒకటి రెండుసార్లు నా రొమ్ముమీద కూడా

ఇంటికి చేరాము అరుగుమీద పడకకుర్చీలో ఆయన నిద్రపోతున్నారు ఇందాక సరిగా చూడలేదుగాని వారి ముఖంలో - వాలకంలో నా కదోలాగ - చిక్కినట్లు - బాగా అలసి యున్నట్లు కనిపించింది రాజారాం లేపాడు లేవండి ఎప్పుడు వచ్చారు? భోజనం చేద్దా"మని అన్నాడు "ఆకలి గాలేదోయ్ నన్ను పడుకోనియ్యి అన్నా రాయన" "ఏం వంట్లో బాగాలేదా" అని ప్రశ్నించాడు రాజారాం "అబ్బే అదేమీకాదు ఏదో మధ్యాహ్నం అదీ ఇదీ తిన్నాను అంతేగాని మీవద్ద మొహమాట మేమిటోయి అన్నారు"

హాలులోనుంచీ అన్నీ విన్నాను నావద్దకు రాజారాంవచ్చి-ఏమమ్మా ఆయన భోజనం చేయరట "ఆకలి లే"దన్నారు అని అన్నాడు ఆమాట విని రాధ పరుగెత్తుకొనివెళ్లి - లేవండి కొంచెమే తిందురుగాని అని బ్రతిమాలింది "అమ్మాయీ మీదగ్గర నాకు మొహమాటమా! ఆకలి లేదమ్మా నన్ను పడుకోనీయండి" అన్నారు ఆయన రాత్రే నే క్షేమసమాచారాలు - మంచిచెడ్డలూ నే నడుగలేదని నామీద కోపం అడిగితే తన శ్రమ అంతా ఏకరువు పెడతారు గానసభకు వెళ్లడం పడదు అందుకని నేను కావలసే అడుగలేదు ఇప్పుడు కూడా భోజనానికి లేవండి అని అనడానికి - బలవంతపెట్టడానికి నాకు ధైర్యం కలగలేదు ఒకవేళ నామీద కోపమైతే నన్ను తిట్టినా కొట్టినా సరేగాని చుట్టాలింటిలో యిల్లా ప్రవర్తిస్తూ వాళ్లకు కూడా అసహ్యం కలగజేసే ఆయనస్వభావం నాకు కోపం తెప్పించింది ఎప్పుడు కూడా యీ మొగుడూ పెళ్లాము యిల్లాగే ఎడమొగాలు పెడమొగాలుగా ఉంటారని వారు భావిస్తారనీ ఇంటివద్ద ఎంత ప్రేమగా ఉంటే ఏమి, నల్గురిలోకి వచ్చేటప్పటికే ఆయన ప్రవర్తన అందరితోపాటు నాకూ అసహ్యంగా తోచేది' "నువ్వడగవమ్మా! భోజనానికి రమ్మని" అని రాజారాం నాతో అన్నాడు అతని బంగు ప్రేమకు మెచ్చుకుంటూ మా ఆయన తెల్వి తక్కువతనమూ పెంకితనమూ నిరసించుకుంటూ ఆయన దగ్గరకు వెళ్లి - "భోజనానికి లేవండి అతను కనిపెట్టుకొని కూర్చున్నాడు మీకోసం" అన్నాను "అతను కనిపెట్టుకొని ఉన్నాడని తినమంటావా, ఆకలి లేకపోయినా తినమంటావా? అతనికోసం - నా ఆరోగ్యం చెడగొట్టుకోమంటావా? అన్నారు ముక్తసరిగా "మీ వేదాంతాలు - మీ మాటలూ నా కర్థంకావు మీ రెప్పడూ ఇంతే అందులో ఇంకొకరింటికివస్తే ఇంకా ఎక్కువవుతాయి ఏమీ లేకపోయినా ఇవున్నాయి" అన్నాను విసుగుగా ఈలా గనడంలో - డబ్బులేనివాళ్లకు మనకే ఇంతంత నైక్కులూ - పెంకితనం ఉంటే ఇంక రాజారాం కెంత ఉండాలో అని ఆ మాట విని లేచి కూర్చున్నారు "నా మాటలు నీ కేమీ అర్థం కావు అర్థంచేసుకొందామని నీ కక్కర లేదు నీ భావాలూ నీమార్గం వేరు నా భావాలూ నా మార్గం వేరు వెళ్లు కనిపెట్టుకొని ఉంటాడు, ఏమనుకొంటాడో" అన్నారు

ఇంటివద్ద ఎప్పుడైనా ఆకలిలేదని అంటూ నా బుజ్జగింపుతో లేచి తినేవారు నాచేత బ్రతిమాలించుకోవడంకోసమే అప్పుడప్పుడు ఆకలిగా లేదని భోజనం చెయ్యకపోవడం - మీరు తినకపోతే నేనూ తిననని నే నంటే లేచి భోజనం చెయ్యడం ఇది మామూలు ఆయన స్వభావాన్ని నేను బాగా ఎరుగుదును పదిపన్నెండేళ్లనుంచి కాపురం చేస్తున్నాను అన్నీ ఎరిగివుండే ఇక్కడ ఆయన ప్రవర్తన నాకు అసహ్యంగా అసభ్యంగా తోచింది ఇంటివద్ద జరిగినట్లు ఇక్కడ అన్ని సదుపాయాలు ఎలా కుదురుతాయి? పెళ్లాం అస్తమానం కనిపించడంలేదనీ - తనతో సరిగా మాట్లాడడంలేదనీ అదనీ ఇదనీ అంటూ ఉంటే నాకు చెడ్డ అసహ్యం - కోపం కలిగింది మన ఆనందాలు మన ఇంటివద్దనే అని నేను-"ప్రతిచోటా ఉండితీరాలని ఆయన" ఇవే మా భిన్నభిన్న ప్రవృత్తులు ఆయన ఆ రాత్రి అరుగుమీదే పడుకొన్నారు, ఇంట్లో పడుకున్న మాకే ఎంతో చలి వేసింది ఆయనకు ఎంత చలిగా ఉన్నా మాట్లాడలేదు నేనుకూడా ఆయన ప్రవర్తనవలన కలిగిన క్రోధంతో జుగుప్సతో ఆయన విషయంలో కలుగ చేసుకోలేదు శాలువా ఉందో లేదో - లోపలికి వచ్చి పడుకుంటారేమో అని కూడ నేను వెళ్లి అడగనేలేదు

రాజారాం పడుకొన్నాడు రోజూ వలె నాకూ రాధకూ కథలు చెప్పడం, మమ్మల్ని వేళాకోళం చెయ్యడం, ఏమీ జరగలేదు నా భర్త ప్రవర్తన వారికి కష్టం కలిగించిందనీ అందుకే నాతోనయినా మాట్లాడడంలేదనీ నేను భావించాను హాయిగా శాలువా కప్పుకొని నిద్రించి ఉదయం లేచాను ప్రొద్దున్నే ఏడు గంటలకిముందే రాజారాం వెళ్లిపోయాడు రాధ కాఫీ టిఫెనలు పట్టుకొని వెళ్లి బావగారికి ఇచ్చి వచ్చింది అయనగారు ఏమీ మాట్లాడక స్వీకరించారు ఆరోజున రాధ తనే వంటచేస్తానంది నేనూ యీ కబురూ ఆ కబురూ చెప్పుతూ పైపనులు చేస్తూ ఆమెకు సాయపడుతున్నాను అంతేగాని మా ఆయన దగ్గరకు వెళ్లలేదు - ఆయనతో ఒక్కమాటయినా మాట్లాడలేదు ఆయన కంత కోపంవస్తే - నాకూ కోపం ఎందుకురాదు? ఓమాటు ఆయనే నన్ను పిలిచారు

"ఏమిటి? రాత్రిమొగుడు వచ్చాడనీ చలిలో పడుకున్నాడేమో అనీ, కష్టం సుఖం అనీ - ఏదో అనబోతూంటే నేను క్లుప్తంగా—

"ఏమోనండీ, పొరుగూరులో నా కిది సిగ్గు ఇన్నేళ్లొచ్చినా ఇంతమంది పిల్లలు పుట్టినా ఇంకా మొగుడితో - ఏకాంతాలూ - సరసాలూ అని వాళ్లనుకొంటారు నాకు సిగ్గు—

"మగడితో మాట్లాడడం - పలకరించడం కూడా సిగ్గేనా? అన్నారు

"మీరు రాత్రినుంచి కోపంగా ఉన్నారు అందుకని నేనూ రాలేదు అన్నాను"

"అయితే ఒకరు అనుకుంటారని - ఆక్షేపిస్తారని సిగ్గు భయమూ ఉంటుందా?"

"ఏమో నాకు భయమే—"

"ఎవరూ చూసెరనే బాగా ధైర్యం కలుగుతే మాత్రం - నీకు భయం - సంకోచం లేదన్నమాట"

"అవు'నన్నాను ఆయన మాట సరిగా తెలుసుకోలేక

"సరే! ఇవన్నీ నాకెందుకులే నీయిష్టం నీది నీవు నీశీలం ఎంతో పవిత్రమైనదని గర్విస్తూ ఉన్నా - కొంచెం జాగ్రత్త-శ్రద్ధ తీసుకోనే నిల్లా గంటున్నానని నామీద కోప్పడకు నా ధర్మం నీ వజాగ్రత్తగా - అపాయస్థితిలో ఉంటే నిన్ను హెచ్చరించడం అంతే

ఆమాటలు విన్నేప్పటికి నాకు అరికాలిమంట నెత్తికి వచ్చింది పెద్దచిరాకు - విసుగూ కలిగాయి అన్నాను "మీ కెప్పుడూ అనుమానాలే అందుకోసం"—అంటూ చెప్పబోతూవుంటే ఆయన "అనుమానం నీమీదకాదు రాజారాంమీద అతని తుంటరితనం నువ్వెరగవు యీ మధ్య హాస్పటల్లో రోగి సంరక్షణకోసంకూడా ఉంటున్న ఓ నలభైయేళ్లదాన్ని బలవంతం చెయ్యబోతే ఆమె తిరస్కరించిందనీ - పెద్ద అల్లరిచేసిందనీ అంతా చెప్పుకుంటున్నారు అతని వాలకం చూస్తే అటువంటివాడేనని నాకూ అనుమానం కలిగింది ఆతుంటరితనం నీమీద ఆమాట అనేసరికి నాకు పెద్ద ఏడ్పు వచ్చింది ఎంత అనుమానం మనిషి, ఇటువంటి ఆయనతో "వేగడం ఎల్లా అని దుఃఖించాను ఆయన మళ్ళీ - ఏకాకినివైన నీవేమి చేయగలుగుతావు? ఇదే నా బెంగ "అతడు చేస్తున్న ఆదరణంలో - వాత్సల్యంలో ఏదో మోసం ఉండి ఉంటుందని నా నమ్మకం" అన్నారు

"నేను నమ్మను ఇంట్లో ఇరవైయేళ్లది పడుచుది, అందమైనది పెళ్లాం ఉండగా - ఇల్లా అనుకోవడం వట్టి మూర్ఖత్వం" అన్నాను "మూర్ఖత్వం అనకో, కాని నిన్నింకొక్క క్షణంకూడా ఇక్కడ ఉండనియ్యడానికి నామనస్సొప్పుకోవడం లేదు నీకు ప్రపంచం అర్థం చేసుకొనే శక్తి లేదు ఇటువంటి వాతావరణంలో ప్రమాదం సూచించే చిహ్నాలు నాకు స్పష్టంగా గోచరించాయి మీ పరస్పర సంభాషణలూ - స్పర్శలూ - మనోభావాలు కనిపెట్టగల్గాను నేను వచ్చేసరికి నిహృదయం బాధపడుతూ ఉండడం గ్రహించాను రాజారాంకూడా నారాకవలన ఏదో బాధ పడుతున్నట్లుంది ఏమిటిది అంటే నువ్వు నామీదవిరుచుకు పడతావు"

"మీ అనుమానహృదయం - అన్నిటినీ శంకిస్తుంది సరే బుద్ధివచ్చింది లేవండి పోదాం మన ఊరు ఇంకెక్కడికయినా వెడితే ఒట్టు - బాగా బుద్ధి చెప్పారు అన్నాను కఠినంగా "సరే నీవు కోపిస్తావనీ - ఏదో అనుకుంటావని నేను నాహృదయం - నా అనుమానం దాచుకోలేను ఇది నువ్వెరుగుదువు "ఏదో వంకపెట్టుకొని నన్ననడానికే వస్తారు అందుకనే మీరు వచ్చారంటే ఏదో తుప్పివేస్తారు నెత్తిమీదనని భయంతో చాలాజాగ్రత్తగాఉంటాను మీతో మాట్లాడడానికే భయం ప్రయోజకత్వం - సంపాదనా - ఏమీ లేక పోయి నా ఇటువంటి వున్నాయి నన్నేడ్పించటానికి ఏ దోషం ఎరుగని నన్ను అల్లా చూసావు ఇల్లా నడిచావని దెప్పిపొడవడం మీకు సరదా ఇంతకూ నా ఖర్మ అని ఏడ్చాను

"ఏడవకు, విను"అని ఏదో చెప్పబోతూ ఉంటే - "నేను" ఊరుకోండి మీ మాటలూ మీరూను ఇంట్లో దానికన్న నే నెక్కువదాన్ననా - పిల్లలు గలదాన్ని నన్ను అమ్మా అమ్మా అంటూ ఉన్నవాడేదో చేస్తాడట" అన్నాను

"అందులోనే ఉంది అంతా అక్కా, అమ్మా అంటూ కనిపించే తుంటరు లెందరో ఉన్నారు కొంతమంది కది సరదా గోముఖవ్యాఘ్రంలాగ వాళ్ళపనులు వాళ్లు చక్కబెట్టుకుంటూ ఉంటారు ఎదుటి వాళ్ల సంసారాలు కూలద్రోయడమే వాళ్ళపని"అన్నారు

"అనుమానపిశాచం బాగా తలకెక్కి మిమ్మల నిల్లా పేలిస్తోంది పిల్లలుగలదాన్ని వయస్సు మళ్లినదాన్ని నా మీదే మీకింత అనుమానంగా ఉంటే తన పడుచుపెళ్లాంమీద రాజారాంకెంత అనుమానం ఉండిఉండాలి మీ రింట్లో ఉన్నారని అనుమానించి తనూ కూర్చొడే ఇంట్లో అదీగాక నా సంగతి - నా క్షేమం మీరు బోధిస్తేనే గాని నాకు తెలియక పోలేదు నేనేమీ చిన్నపిల్లనూ కాదు తన్మశీలం తనే కాపాడుకోవాలిగాని ఒకరు చెప్పారని చెప్పలేదని ఉండదు గదా నిజంగా స్త్రీ తల్చుకుంటే మగవాళ్లెంత గింజుకు కొట్టుకొన్నా, ఎన్ని రక్షణలు కల్పించినా ఆపుచెయ్యగలరా?"

నా ధోరణి తీవ్రరూపం దాల్చింది ఇది గ్రహించి ఒక క్షణం ఆగి ఆయన, అన్నపూర్ణా చాలు ఏదోమనసు పట్టలేక ఇంతదూరం వెళ్లాను నీమనస్సుకు నొప్పి కల్గించాను నీనిజాయితీ శంకించినందుకు - పశ్చాత్తాప పడుతున్నాను నీ శీలం శంకించిన నా దోషానికి భగవంతుడు ప్రతిఫలం నా కిస్తాడులే మహా అసహ్యకరమైన వ్యాధులు నాకు సంప్రాప్తింప జేస్తాడులే పొరపాటు క్షమించు"అన్నారు ఆయన ఉద్దేశ్యం నేను గ్రహించలేక పోయాననీ, ఎంత చెప్పినా అర్థం చేసుకోలేనన్నీ, నా మనస్సుకు కష్టం కలిగిందని గ్రహించారు అంతే ఇంకేమీ అనలేదు విచారముఖంతో యిటకు వెళ్ళిపోయారు నాశీలం నేను జాగ్రత్తగా కాపాడుకుంటూ ఉన్నా నాభర్త ఇంత శంకించడం నాకు నిజముగా కష్టంగానే ఉంది రాజారాం రాకుండానే భోజనం చేశారు ఏజారుపని ఉందని చెప్పి ఇంటికె వెళ్లిపోయారు యీ సంగతి సాయంకాలం హాస్పిటలునొకరు వచ్చిచెప్పాడు

రెండు మూడు రోజులైంది ఆవేళ బాగా మబ్బుపట్టి వర్షం కురుస్తోంది చలిగాలి వీస్తోంది రాత్రి భోజనాలు పెందరాళే చేసి పడుకున్నాము రాజారాంకూడా ఎక్కడికీ బయటకు పోలేదు 8 గంటలకే పడుకున్నాడు ఇన్నిఏళ్లు వచ్చినా, ఇన్నాళ్లనుంచి కాపురం చేస్తున్నా నా హృదయం ఎటువంటిదో నా భర్త గుర్తించలేక పోయారని, ఆయన శంకాస్వభావం మారలేదని, యీ విషయమే ఆలోచిస్తూ పడుకొన్నాను యీ రెండురోజులు రాజారామ్, రాధా అంత సంతోషంగా లేరు మా మూలాన్ని వారికీ కష్టం కలిగిందని, ఇంక మా ఊరు వెళ్లిపోవాలనీ ఆలోచించాను రెండు గంటల ఆ ప్రాంతంలో నాకు మెలకువ వచ్చి కళ్లు తెరచి చూచాను నా మంచంమీద ఎవ్వరో కూర్చుని యున్నట్లు, నా బుగ్గలూ, పెదిమెలు, నా సర్వావయవాలూ నిమురుతూ ఉన్నట్లు తోచి ఉలిక్కిపడ్డాను దీపం లేదు అంతా చీకటిగా ఉంది నేను లేవబోయాను. కాని ఆ వ్యక్తి లేవనీయలేదు గుర్తించాను ఆతడు రాజారామే ఛీ మీద పడుకొని నా బుగ్గలమీద, కళ్లమీద ముద్దులవర్షం కురిపిస్తున్నాడు ఆత్రంగా "నేను-పో, తప్పు" అని గద్దించాను. అతడు లేవలేదు. మళ్లీ గెంటివేశాను అతడు కదలలేదు గట్టిగా కేకలు పెడితే, అల్లరిచేస్తే, అతని తోపాటు నాకూ అవమానం తప్పదు మళ్లీ జన్మలో యీ గుమ్మం త్రొక్కి చూడడానికి వీలు లేదు ఈ కాస్సేపూ కళ్లు మూసుకుంటే రెండవవాడికి తెలియబోదనీ, నా సతీత్వం సచ్చరిత్రతకు భంగం కలగదనీ యోచించాను నా ధ్యేయం నా యీపని ఇతురులకు తెలియకుండా ఉంటే చాలు అంతే రాధకు తెలిస్తే ఆమెదృష్టిలో నుంచి జారిపడి పోతాననే భయం మాత్రం వేసింది ఆ భయంతోనే "రాధ వస్తుంది" అని నెమ్మదిగా అన్నాను యీ రెండు మాటలు కూడా చాల ప్రయాసపడితేనేగాని నోటినుంచి రాలేకపోయాయి "రాధభయం లేదు గుర్రేపెట్టి నిద్రపోతోంది" అనే అతని సమాధానం నాకు తాత్కాలికంగా తృప్తికల్గించింది ఆ చలిరాత్రిలో అన్నివిధాలా ఆకర్షణీయమ

తాజ్ మహల్ బీడీలు
వెనుకటి పేరు ప్రఖ్యాతులు కలిగినవి

ఇంకను సాటిలేనివిగాను శ్రేష్ఠమైనవిగాను వున్నవి. తనికీమాలిన నకలు బీడీలకు మోసపోవద్దు. వివరములకు మాన్యుఫాక్చరర్లు

మెసర్సు సయ్యద్ ఖాదర్,

వాషర్ మన్ పేట, : : మద్రాసు 21.

వచ్చి నన్ను ముట్టుకొనడం బ్రతిమాలడంతో నాలోనూ ఏదో చెప్పరాని మైకం కలిగింది ఆ క్షణంలో నేను పొందియున్న సౌఖ్యం ఇంతకుముం దెప్పుడూ ఎరుగను నూతనత్వంలో ఎంత హాయి ఉందో అవగతమయిం దిప్పుడు నాకు

రాజారాం నావద్దనుంచి వెళ్లిపోయ్యాక నా కనేకభావాలు కలిగాయి ఇన్నాళ్లనుంచీ ఎంతో భద్రంగా - ప్రాణప్రదంగా కాపాడుకుంటూ వచ్చిన దివ్యరత్నాన్ని ఆలోచనలేక, మనస్సు దృఢత్వంలేక, రాగిపైసల కమ్మివేశానే అనీ రాజారాం ఇంతదుష్టుడనే నా భర్త మెత్తుకొన్నారనీ, అందుకే జాగ్రత్త జాగ్రత్త అనీ హెచ్చరించారనీ, ఇప్పుడెందు కంగీకరించావా అనీ, పతితురాలనై పోయాననీ వాపోయాను. నేనే కాదు ఇటువంటి పరిస్థితులలో అంతా ఇంతే నని ఓదార్చుకొన్నాను

ఉదయం అయింది చిరునవ్వునవ్వుతూ నేనూ రాధా ఉన్నచోటికి వచ్చాడు రాజారాం ఎందుచేతనో అతన్ని చూడగానే నా హృదయం జల్లుమంది "ఏమమ్మా, రాత్రి ఎంత చలివేసిందో నువ్వు పడుకొన్న హాలులో కిటికీతలుపు తీసే ఉంది నీకు చలివేయకుండా నేను మూశాను నువ్వెరగవు" అన్నాడు రా నవ్వుతూ "మీరు డాక్టరులు చలిలేకుండా మందువేస్తారు మాకు ఇంక చలి ఎందుకుంటుంది? అవునా అక్కయ్యా?" అంది రాధకు తెలిసిపోయిందా అని ఆమె కేసి తేరిపార చూసాను సమాధానరూపంగా కొంచెం నవ్వాను

ఇంక చెప్పేదేమున్నది? రోజూరోజూ వచ్చి బలవంతం చెయ్యడం నే నల్లరి, అవుతుందనే భయంతో అంగీకరించడం, మళ్లీ బుద్ధిచెప్పుకోవడం, రోజూ ఇల్లాగే జరిగిపోతోంది రాధకిదేమైనా తెలిసిపోలేదు గదా అని ఆమెను అనేకవిధాల పరీక్షించాను ఆమె కేమీ తెలియలేదనీ నమ్మకం కలిగాక ధైర్యం కలిగింది ఎట్లయినా ఇంక ఇక్కడనుంచి వెళ్లిపోవాలని - ఇక్కడే ఇంకా ఉంటే యీ రహస్యం వెల్లడి అయిపోతుందనీ సంకల్పించుకొన్నాను

ఇల్లా గయిదు రాత్రులు గడిచాయి మా ఆయన వచ్చారు ఆయన్ని చూడగానే నాకు గుండెల్లో బాకుతో పొడిచినంత బాధ కలిగింది ఇదివరకు లేని ప్రసన్నముఖంతో ఆయనతో మాట్లాడాను ఆయన మహానందంతో పొంగిపోయ్యారు నేనంటే ఆయన కెంతో ప్రేమ నా సుఖంకోసం, నా చిరునవ్వుకోసం ఆయన ఎంతో కోరుతూ ఉంటారు నన్ను విడిచి ఉండడమంటే ఆయనకు పెద్ద కష్టంగా బరువుగా ఉంటుంది ప్రతిరోజూ నేనాయన చూపునుంచి, బాహుపంజరంనుంచి దూరంగా ఉండకూడదని ఆయన భావం నేనిప్పుడు చేచేత్లా ఎంత ద్రోహంచేశానో ఆయనకు తెలియదు నా కృత్రిమ ప్రేమనటన ఆయన తెలుసుకోలేక పోయారు మాటల ప్రస్తావనలో తనకు చాలా ఇబ్బందిపడవలసి వస్తోందని, రెండు రోజులనుంచి అసలు భోజనమే చేయలేదని ఆయన అంటూఉంటే నాకు ఏడుపు వచ్చింది రేపు వెళ్లిపోదామని ఆయన చెపితే ఎన్ని ఆటంకాలు వచ్చినా రేపు వెళ్లిపోదామని నేనూ అన్నాను

భోజనము లయినతర్వాత మా ఆయన రాజారాంతో, రాధతో రేపు కుటుంబాన్ని తీసుకు వెడ్తామని చెప్పారు ఇన్నాళ్లవరకు ఇంటిలో పెట్టుకొని, ఇంత గౌరవం ఇంత ఆదరణ చూపించినందుకా దంపతులను చాలా ప్రశంసించారు ఇంకా యీ ధోరణిలోనే - యీ కాటకం రోజుల్లో మాస్టరీజీతంరాళ్ల మీద కుటుంబపోషణ చాలా దుర్భరంగా ఉందనీ, చేసిన అప్పులు తీర్చలేకపోతున్నాననీ ఎల్లాగైనా రెండువందల రూపాయిలు సాయం చేస్తే, మళ్లీ త్వరలోనే ఇచ్చివేస్తాననీ దీనంగా అడిగారు లెఖ్ఖ సర్దుబాటు చేస్తాననీ, ప్రయాణం సంగతి రాధతో చెప్పి తీసుకువెళ్లవచ్చుననీఅంటూ రెండువందల రూపాయిలు తెచ్చియిచ్చాడు నేనారోజున రాజారాంని తిరస్కరించియుంటే ఇంత సహాయం రాజారాంవల్ల లభించియుండేదికాదని, నేను చేసింది కుటుంబాన్ని రక్షించుకోడానికి మంచిమార్గమైనదనీ కొంచెం తృప్తిపడ్డాను

నేనా రాత్రే మూటా ముల్లే సర్దుకొన్నాను బంధువులకు సహాయం చేయడం తన విధి అనీ, యిదో పెద్దత్యాగం కాదనీ యీ సొమ్ము తిరిగి తన కివ్వనక్కరలేదనీ రాజారాం అనే మాటలు ఆలోచిస్తూంటే - నా "స్వీకృతి" కిది ఫీజు రూపంలో ఇచ్చాడని తోచింది

సినీమా చూచివస్తానని మా ఆయన వెళ్లిపొయ్యారు నేనూ ఏదో ఆలోచిస్తూ పడుకొన్నాను పన్నెండుగంటలయ్యాక రాజు నన్ను లేపాడు మెల్లగా - ఆ రూపాయిలు తిరిగి తన కక్కరలేదని యీ ఆనందం జన్మలో మరచిపోలేననీ - నెలకో రెండు నెలలకో ఓమాటు వస్తూ ఇల్లాగే పదిరోజులుండి వెళ్లుతూ ఉండవలసిన దనీ కోరాడు ఇదే ఆఖరు కలయిక రేపేగదా ప్రయాణమనీ నిట్టూర్పు పుచ్చాడు రాజు తిరిగి వెళ్లిపోయాక నేను చాలా కంగారుపడ్డాను కిటికీ పైరెక్క మూయడం, దీపం ఆర్పివేయడం పొరపాటున మరచిపోయాను గబగబా తలుపు తీసుకొని అరుగుమీదకు వచ్చాను ఎవడో మెట్లు దిగుతూ విసవిసా నడచిపోతూ ఉండడం స్పష్టంగా చూచాను నా భర్తమాత్రం కాదుగదా భగవంతుడా అని భయపడ్డాను టైము చూచాను పది నిముసాలు తక్కువగా పన్నెండుగంట లయింది సినీమా ఇంకా వదిలివెయ్యరని నా భర్త సినీమాలో ఉండిఉంటారని, ఈ కనిపించిన వ్యక్తి ఎవడో అన్యుడనీ ధైర్యం తెచ్చుకొన్నాను అయినా నిద్రపట్టలేదు ఒంటిగంట, రెండుగంటలు, నాలుగుగంటలు ఆరుగంట లయింది ఆయన సినీమానుంచి రాలేదు ఏమా కారణం అని ఆలోచిస్తున్నాను మనస్సు వికలంగా ఉంది ఇంతలో రాధ పిలిచింది తన బట్టలు - మంచం వేరే పడవెయ్యమంది నా కర్థమైంది రాధ బహిష్టు అయింది "అక్కయ్యా! నాకు స్నానం అయిందాకా మీ ప్రయాణం లేదు యీ నాల్గురోజులూ బావగార్ని శ్రమపడమని కోరుతాను" అని అంది నాకే ఆటంకం - ఏదో అపశకునంలాగ భయంగా తోచింది నే నేమీ మాట్లాడలేకపోయాను

7 గంట లయింది ఆయన వచ్చారు "రాత్రి ఎన్ని సినీమాలు చూస్తున్నారు? మీ కోసం ఎన్నిసార్లో తలుపుతీసి చూచాను" అన్నాను ఆయనముఖం బాగా వాడిపోయియుంది నిద్రలేమిచేత ననుకొన్నాను

"అబ్బే! రాత్రి సినీమాలో చిన్ననాటి స్నేహితుడు కనిపించాడు తన యింటికి తీసుకుపోయి ఇంతవరకు నన్ను రానియ్యలేదు నా సంసారపరిస్థితు లన్నీ తెలుసుకొని దేవుడిమీద వట్టు పెట్టుకొని నేను వద్దు అంటూన్నా వినక, రెండువందల రూపాయి లిచ్చాడు ఇవిగో, రాత్రి రాజారాం యిచ్చినవి అతనికి యిచ్చివేయి" అన్నారు

"నే నివ్వను మీరే యిచ్చుకోండి" అన్నాను రాజారాంతో నా కెక్కువగా పరిచయం లేనట్లు ఆయన భావించా లని నా ఊహ! ఆయన మాటలు విని రాత్రి నాపడిన అనుమానం తీరింది బెంగ తీరింది "అడగగానే అంత ముద్దుగా ప్లయిచేశాడు ఇప్పుడు వెళ్లి నీ చెప్పు నా కక్కరలే దిదిగో అనడం మోటుగా ఉంటుం దని నా యూహ" అని అన్నాను

రెండు పచ్చనోట్లూ నాముందు పారేశారు "న వ్వన్నీ ఎరిగినదానవు అతని మనస్సు విరిగిపోనివిధంగా నువ్వే చెయ్యి" అన్నారు

ఇంతట్లోనే రాధ వచ్చి, యీ నాల్గురోజులూ ఆగండి మాకోసమని, ప్రతిమాలు తున్నానని అంది ఆయనగారితో ఆయన మాట్లాడలేదు నేనే మెల్లగా—ఇన్నాళ్లూ ఉండి యిటువంటి పరిస్థితుల్లో వెళ్లిపోతే నల్గురూ ఏమనుకుంటారు? ఏంచేద్దామని ప్రశ్నించాను.

"అదీ నీయిష్టమే నాయిష్టం - నాయాజ్ఞా ప్రతిపానికి ఎందుకు? నీకు మాత్రం అన్నీ ధర్మాలూ తెలియవనా? సరే అల్లాగే చెయ్యి" అన్నారు

"మీరూ ఆగండి నా స్నానంరోజునే మీ ప్రయాణం తప్ప"దని రాధ మళ్లీ అంది

"ఇందులో అన్నిసార్లు అడిగేదేమున్నదమ్మా? పుస్తె ముడి వేసినంతమాత్రంచేత ఆవిడ మీద సర్వాధికారాలూ చెలాయిస్తున్నానని భయపడకు మీ అందరికోర్కె తీర్చడం మావిధి రావడం మాయిష్టంగాని వెళ్ళడం మీయిష్టంలోనిది" అన్నారు ఇంకా ఆయన "నేను కూడా ఇప్పుడు మునపటివలె శ్రమించనక్కరలేదు చేత కొన్నినాళ్లు బాధ పడ్డాను భయపడ్డాను ఇప్పుడో - బాగా ప్రయత్నిస్తే ఉపాయం దొరకక పోదుగదా అందుచేత నా కేమీ శ్రమ లేదు" అంటూ అక్కడే ఉన్న పడక కుర్చీలో కూర్చున్నారు రాధమ్మ ఎంతో మురిసిపోయింది ఆగడానికే నామనస్సూ బాధపడుతూ ఉంది కాని ఎల్లా? ఇరుగుపొరుగువారూ, బంధువులూ అంతా ఏమనుకుంటారు? నామనస్సు బహువ్యాకులంగా ఉంది మా ఆయనతో ఆగండి యీ నాల్గురోజులూ, కలిసి వెళ్లిపోదామన్నాను రాత్రి చూచిన సినీమాబడలికం ఇంటికి వెడితేనేగాని తగ్గదనీ, వెళ్ళిపోతున్నాననీ, నాసమాధానం ఏమీ వినకుండానే ఇంకే మాటా పలుకకుండా గబగబా వెళ్ళిపోయారు నా శరీరం, నాహృదయం ఏదో చెప్పలేని ఆవేదనతో, బాధతో మండిపోతూఉంది

(సశేషం)

దమ్మిడీతో పెండ్లి

(14 వ పేజీ తరువాయి)

మహారాజుగారూ మీ అమ్మాయిని నాకు యిచ్చి పెండ్లి చేస్తారా? చెయ్యరా? అని ప్రశ్న వేసినాడు. అప్పుడు రాజుగారికి పట్టరాని కోపము వచ్చి ఓ భటులులారా వీడిని తక్షణము చెరసాలలో పెట్టమని ఆజ్ఞాపించిరి వెంటనే ఆజ్ఞప్రకారము ఈ పిల్లవాడిని చెరసాలలో పెట్టిరి.

యిట్లు కొంత కాలము గడచిన తరువాత ఈ పిల్లవాడిని చూచుటకు రాజుగారు, రాణిగారు, రాజుగారి కూతురు యింకా వాళ్ల బంధువులు అంతా వాడున్న చెరసాలదగ్గరకు వచ్చి చూస్తూవున్నారు వెంటనే వాని రెంటి ముక్కురంధ్రములలో నున్న ఏనుగును, సింహమును బయటికి తీసినాడు. అప్పుడు ఆ రెంటి రంధ్రములలో వున్న నీరు బయటికి వదలివేసినాడు. అప్పుడు ఈ ప్రవాహములో ఈ రాజుగారికుటుంబము అంతా ఆ నీటిలో మునుగుతూ, తేలుచూ పోతున్నారు. అప్పుడు ఆ బాధకు ఆగలేక రాజుగారు లేచి "నా కూతురును నీకు యిచ్చి పెండ్లి చేస్తాను" అని పెద్దకేక వేసినాడు అప్పుడు వాడు ఆ కేక విని మరల ఆనీరంతా తన ముక్కు రంధ్రములలోనికి పీల్చుకొన్నాడు అప్పుడు రాజుగారు కూతురిని ఈ పొట్టి పిల్లవాడికి యిచ్చి పెండ్లి చేసినాడు. వెంటనే తన పెళ్లామును యింటికి తీసికొని వచ్చి, "అమ్మా యిదిగోనే నా పెండ్లాం. యిదిగోనే నా దమ్మిడీ "అని వాళ్లమ్మకు చూపించినాడు. వాళ్లమ్మ పిల్లవాడి తెలివితేటలకు చాల మెచ్చుకున్నది. అంతా సుఖముగా వుంటున్నారు.

పటేల్ ఉపన్యాసం

(9 వ పేజీ తరువాయి)

లేదనీ, ఇప్పటి కొరత కృత్రిమమనీ, రైతులు తమ ధాన్యాన్ని ఇతరులతో పంచుకొని, కొద్దికాలం కొంత బాధను అనుభవించాలనీ చెప్పారు. ఎక్కువధర లడగకండి, ధాన్యం ఇవ్వకండి" అని రైతులకు చెప్పేవారు దేశద్రోహులు ఇదివరకు కాంగ్రెస్‌లో ఉండినవా రిప్పుడీవిధంగా చేయడం ఘోరమనీ ఉపప్రధానమంత్రి అన్నారు

దేశంలోని విదేశీభూభాగాల విషయం చెప్తూ అక్కడి ప్రజలు వచ్చి ఒకవిధంగా, అక్కడి ప్రభుత్వం ఒకవిధంగా అక్కడి పరిస్థితులను నివేదిస్తూ ఉండటం జరుగుతున్నదని చెప్పి, ఈ విషయాన్ని విదేశాంగ వ్యవహారశాఖ విచారిస్తున్న దన్నారు

రైల్వేసమ్మెను గురించి, సైనికవ్యయాన్ని గురించీ ఉపప్రధాని దీర్ఘంగా మాట్లాడారు. సైనిక నిర్మాణానికి దాదాపు 180 కోట్లు కావాలన్నారు మంచి నౌకాబలం అవసరమని చెప్తూ చెన్నరాజధానికి గొప్ప, విస్తీర్ణమైన సముద్ర కోస్తా కలదనీ, ఈ రాష్ట్రీయులు హెచ్చుగా నౌకాబలంలో చేరాలనీ సూచించారు గత రెండువందల సంవత్సరాల్లోనూ దేశరక్తాన్ని పూర్తిగా పీల్చివేయడం జరిగిందనీ, దేశం రక్తం లేక పాలిపోయిన స్థితిలో ఉందనీ చెప్పి నేటి రైల్వేల స్థితి పళ్ళూడిపోయిన వృద్ధవితంతువులా ఎముకలు బయటపడి ఎండుకుపోయి ఉందన్నారు. ఈ రైళ్లను సరిగ్గా నడిపించడం అవసరమని, అది జరిగి దేశం రైళ్లు గాడిమీద పడకపోతే మనకు స్వాతంత్ర్యం వచ్చినందుకు మనం పశ్చాత్తాప పడతామనీ చెప్పారు.

"ముందు దేశసంపదను వృద్ధిచేయాలి ఆతరువాత సంపదను అందరూ పంచుకోవచ్చు కాని కొందరు మిత్రులు ముందు ఉన్నదాన్ని పంచుకొని ఆ తరువాత అందరం కలసి పనిచేస్తాం అంటారు అందువల్ల ఇప్పుడున్న సంపద ఎవ్వరికీ అక్కరకు రాకుండా పోతుంది. కనుక ముందు దేశసంపదను వృద్ధిచేయడానికే అందరూ కృషి చేయాలి అది ప్రతి భారతీయునకూ విధ్యుక్తధర్మం" అని సర్దార్ పటేల్ హెచ్చరించారు

ఉపన్యాసాన్ని ముగింపుచేస్తూ ఉపప్రధానమంత్రి ప్రేక్షకుల హృదయం ద్రవించేటట్లు ఇలా చెప్పారు "బహుశః ఇదే నాకడసారి రాక కావచ్చును తరువ తడవకి ప్రయాణం చేయగల దార్ఢ్యము లేదు కనుక నే మీకు ఒకటి రెండు విషయాలు చెప్పిపోదామని వచ్చాను మనం ఇప్పుడు ఎక్కడ ఉన్నాం? మన భవిష్యత్తు ఎలా ఉండబోతున్నది? అనే విషయం మీకు చెప్పిపోదామనే వచ్చాను అశ్వాసాంతంలో ఈ దేశాన్ని పట్టాలపై ఉంచి, ఒకరి ప్రేరణ లేక దాని కదే ముందుకు సాగిపోకలిగిన స్థితిలో పెట్టి, బలిష్ఠంచేసి శక్తిసంపన్నమైన రాజ్యంగా చేసి, మనం ఏ మహానాయకుని హత్య చేశామో ఆ మహాత్ముని నాయకత్వానికి భారతదేశం అర్హురాలని నిరూపించడానికే నేనూ నా సహమంత్రులూ ప్రయత్నిస్తున్నాం

"మీరు చూపిన వాత్సల్యానికి ఆనందభరితుడనైతిని నేను కఠినమైన కష్టం కల్గించే మాటలు కొన్ని చెప్పాను అవి ఎంత చేదుగా ఉన్నప్పటికీ అది సరియైన ఔషధం, తగిన మోతాదులో నేను మీ కిస్తున్నాను (హర్షధ్వనులు) నే నేమైనా కఠినమైన పరుషమైన మాటలు అంటే నన్ను మన్నింపమనే మీ వాత్సల్యానికి ప్రతిఫలంగా కోరుచున్నాను నిష్కాపట్యంతో మనఃస్ఫూర్తిగా, మీ అండను నిలబడగోరు వినమ్రుడైన మీ సేవకుని సలహాగా వాటిని స్వీకరింపకోరుచున్నాను భగవదిచ్ఛ అయిన మీ ఆశలు ఫలించిన [illegible] తిరిగి మీరు దేశానికి నాయకత్వం వహించి ముందు నిలబడినారని చూచి ఆనందించేందుకు మరొకసారి వస్తాను."

కుష్ఠు * బొల్లి

వగైరా మేహమచ్చలు, సెగ, సవాయివ్యాధులకు, గ్యారంటీ-చికిత్స క్యాటలాగుఉచితం
జి వి రెడ్డి, ప్రొప్రయిటరు బి రెడ్డి & కో
(రిజిస్టర్డు) గోపాలపురం, తూ॥గో॥జిల్లా

గనోక్వెల్
అన్నిసెగలకు గంటలలోగుణము
ఈశ్వర ఫార్మసీ రాజమండ్రి.

కథానిక

స్త్రీ హృదయం

"శ్యాంబాబు"

(గత సంచిక తరువాయి)

రాజారామ్

ఇంటికి వచ్చేసరికి ఉదయం 10 గంటలయింది బయట అరుగుమీద రాధ కూర్చుని ఉంది సంగతి గ్రహించాను. మరి వా ళున్నార వెళ్ళిపోయారా అని అడిగాను "ఉన్నారు నేనెంతో బ్రతిమాలగా బ్రతిమాలగా అక్కయ్యను పిల్లలను ఉంచివేసి ఆయన మాత్రం వెళ్ళిపొయ్యా"రని అంది లోపలికి వెళ్ళాను అన్నపూర్ణవంటంతా చేసి నాకోసం నిరీక్షిస్తూ కూచుని ఉంది ఆమె ఏదో దీర్ఘాలోచనలో ఉన్నట్లుగా కనిపించింది ఆమె ముఖంలో ఏదో విచారముద్రకూడా స్పష్టంగా కనిపిస్తోంది

"ఏమమ్మా అల్లా ఉన్నావు, ఆపుచేసినా మనిమీదకోపమా? లేక ఆయన మళ్ళీ ఏదైనా అన్నాడా?" అన్నాను "అబ్బే యేమీ లేదు ఊరికేనే" అంది ముభావంగా

నీళ్ళు సిద్ధంగా ఉన్నా యి ఆమె తోడి యిచ్చింది స్నానంచేసి భోజనానికి కూర్చున్నాను "మీరు తినకపోయారా! నాకోసం కూర్చోవడ మెందుకు? నేను వేళకు వేస్తానా" అన్నాను

"ఇంతకూ ప్రొద్దేమీ పోలేదుగా"అంది ఆవిడ ముఖం, ఆవిడ ఉలూ చూసేసరికి ఏదో విషయం ఉందనీ, నాతో చెప్పడంలేదని గ్రహించాను తడిస్తూఉండగా ఆమె చెయ్యి పట్టుకొని నాదగ్గరగా కూర్చోపెట్టుకొన్నాను "మళ్ళీ ఏమైనా అన్నాడా? మన విషయం తెలుసుకొన్నాడా?" అని అడిగాను "ఏదు ఎల్లా తెలుస్తుంది? ఏమో నా కేమీ తోచడం లేదు అంతా అయోమయంగా ఉంది"అని అంది నామీద కోపమా? అన్నాను ఆమె బుగ్గ నిమురతూ "నీమీదా! ఎందుకని! ఊహుఁ—"అంది అన్ని విషయాలు రాధతో చెప్పడం అలవాటుగాని మనవిషయం మాత్రం చెప్పలేదు దైవసాక్షిగా అన్నాను "ఆయిన దేదో అయింది రాధకు తెలియ నియ్యకు అంతే నిన్ను కోరేది" అని అంది నీ కా భయం అక్కరలేదు మరి ఇల్లా ఎందుకున్నావు? హుషారుగా రోజులాగ లేవు నాకలాగో ఉంది అన్నాను "రాత్రి నువ్విచ్చిన సొమ్ము నీకు తిరిగి ఇచ్చేయమని చెప్పి, నాచేతికి ఇచ్చారు ఎవరో స్నేహితుడు సొమ్ము సర్దుబాటు చేశాడుట ఉందు, తెస్తా"నంటూ లేవబోయింది నేనామె చెయ్యి పట్టుకొని లేవనియ్యలేదు ఆ సొమ్ము నాకూ అక్కరలేదు ఏనాడో నీకోసం ధారాదత్తం చేసాను నేను తిరిగి పుచ్చుకోనన్నాను —నా ఉదారత్వంవలన ఆమెకు సంతోషం కలుగుతుం దనుకొన్నాను

"నాకూ అక్కరలేదా సొమ్ము. నీ సొమ్ము కాశించలేదు నేను మరి యెందుకు నీకు లొంగిపొయ్యానో దైవానికి తెలుసు ప్రతిఫలం కోరి కాదు మాట తీసెయ్యలేక, తిరస్కరిస్తే నీవూ నేనూ అల్లరిపడిపోవలసివస్తుం దనీ అంతే—" అంది

"నీ పరోపకారబుద్ధికి మెచ్చుకుంటున్నాను నువ్వు వెళ్ళేలోగా సొమ్ము తీసుకొంటానులే" అన్నాను మనస్సులో మాత్రం ఆమెచపలచిత్తం గ్రహించి విచారించాను పైకి ఇంతగా కబుర్లు చెప్పుతుండే అగ్నిహోత్రంవంటి దనిపేరు సంపాదించిందే ఇంత తేలికగా, పరిస్థితి తెలుసుకొని ప్రవర్తిస్తే ప్రతిస్త్రీ ఇంతే అని నిర్ణయించుకొన్నాను

భోజనం చేసి లేచాను ఈ రోజంతా ఆమె అదో రీతిగా మందంగా విచారంగా ఉంది ఏదో ఆలోచనాభారంతో ఉంది నా కేమీ అర్థం కాలేదు నేనూ ఆమెతో అధికంగా మాట్లాడలేదు

ఆ మధ్యాహ్నం 4 గంటలకి రాధ అక్క శాంతా, మొగుడు విశ్వనాథమూ వచ్చారు విశ్వనాథం తాలూకాఆఫీసులో గుమాస్తా, సామాన్య సంసారి యీమధ్య నెలరోజులనుంచి అతని కనారోగ్యంగా ఉంటోందని నా సలహాకోసం వచ్చామనీ అన్నారు రాధవంటి సౌందర్యవతు లుండరని నేననుకొన్నాను కాని శాంతిఅందము రూపు రేఖలు చూస్తే నా కాశ్చర్యం వేశాయి నా పెళ్ళికి శాంతిగాని విశ్వనాథంగాని రాలేదు ఇంతకు ముం దెప్పుడూ వాళ్ళను చూచి యుండలేదు శాంతకు ఇరవయ్యి, ఇరవయిరెండేళ్ళుంటాయి పరిపూర్ణయౌవనంలో ఉంది సంతానము లేదు విశ్వనాథం బక్క పలచగా ఉంటాడు ఎన్ని చెప్పినా శాంతకు తగిన మొగుడు కాడని నా యూహ

విశ్వనాథాన్ని పరీక్ష చేశాను ఎక్కువ పరిశ్రమవలన వచ్చిన దని ఓ నెలరోజులు విశ్రాంతి తీసుకుంటూ మందు పుచ్చుకోవా లనీ అన్నాను నెలరోజులు మా యింట్లోనే ఉండమన్నాను నేను చెప్పిన మందులు కొనుక్కొని ఇంటిదగ్గరనే పుచ్చుకొంటా మన్నాడు అందుమీద నేను, దగ్గరి బంధువులకి ఓ నెలపాటు భోజనం ఆతిథ్యం ఇవ్వలేని దరిద్రుణ్ణి కానని, తరువాతి మీ యిష్టమని అనేప్పటికి, అతను 'అబ్బే, అది కాదోయి తప్పకుండా ఉంటాను అయితే రేపు వెళ్ళి ఒక నెల సెలవు పెట్టితిరిగి వస్తా'నని అన్నాడు. నాకూ రాధకూ చాలా సంతోషం కలిగింది

రాత్రి అన్నపూర్ణను కలుసుకోడానికి వీలు లేకపోయింది ఇన్నేళ్లు వచ్చినా క్రొత్తగా కాపురానికి వచ్చినదానిలాగ అన్నపూర్ణకు మొగుడిదగ్గరే సిగ్గుపడే స్వభావం నాకు బాగా తెలిసియుండడంచేత, ఇంటిలో చుట్టాలుండడంచే తానే నాతోను పలకరించ లేదు అన్నపూర్ణలో పరపురుషుడి స్నేహంకోసం తహతిహ లేదనీ, కాని అనుకూలమయిన పరిస్థితి చూచి బలవంతంచేస్తే తిరస్కరించే శక్తి లేదనీ నేను గుర్తించాను ఎదుటివారి మనస్సు మెప్పించడం ఆమె కిష్టముండదు ఇది నేను బాగా ఎరిగియుండడంచేత ఇవ్వేళ అన్నపూర్ణతో సరిగా మాట్లాడనైనా లేదు

మరునాడే విశ్వనాథం వాళ్ళ ఊరు వెళ్ళిపోయాడు శాంత మొగుడితో వెంటనే తిరిగి రమ్మని మరిమరీ చెప్పింది చాలా కాలానికి కలుసుకోవడంచేత అక్కాచెల్లెలూ మహానందంతో కబుర్లు చెప్పుకుంటూ కాలం గడుపుతున్నారు రెండురోజులు గడిచాయి శాంత నాతో చనవుగా, వేళాకోళంగా మాట్లాడేది తన మొగుడు గోవువంటివా డనీ, వేళకన్నం తినాలనీ మాసినగుడ్డ విడువాలనే ధ్యానం కూడా ఎరుగడ నీ, తను కంటికి రెప్పలాగ, చంటిపిల్లవాడిని చూచినట్లుగా చూస్తూ సంరక్షణ చేస్తున్నా ననీ అనేది అస్తమానం భర్త సాధు శీలత్వం, అమాయకత్వం వర్ణిస్తూ ఉండేది భర్తకు వచ్చిన అనారోగ్యం తనకు వస్తే బాగుండు నని, ఎల్లా ఉంటాడో అని కంట తడిపెట్టుకొనేది అన్నపూర్ణా, రాధా ఆమెగుణాలు చూచి ఆశ్చర్యపడేవారు

శాంతను చూచినప్పటినుంచి, 'యీ మెకూడా అన్నపూర్ణవంటిదే' నని అనుకొన్నాను అన్నపూర్ణ మాత్రం - పిల్లలు కలది తన శీలాన్ని అంత పొగుడుకొనేది అన్నేళ్ళనుంచి కాపురం చేస్తున్నది ఇంత తేలికగా లభ్యమవుతుం దని మొదట్లోనే ననుకోనేలేదు ఇంక శాంతో, పడుచుది, పిల్లాజెల్లా లేనిది యీ పతిభక్తి కబుర్లు, యీ నటన, ఎంతవరకో నా కర్థమయ్యాయి ప్రపంచంలో స్త్రీలు తమ పాతివ్రత్యం, పవిత్రత మాటలలో ఒలకపోస్తూ, మధ్య మధ్య తప్పటడుగులు వేస్తూ, నటిస్తూ ఉంటారని నాకు ఎప్పుడూ ఉన్న ఉద్దేశ్యం తదనుగుణంగానే, అటువంటి స్త్రీలనే నేను పరీక్షించి చూశాను. శాంతమాత్రం? సరే పరీక్షించాలని నిశ్చయించుకొన్నాను హాలుప్రక్కనే ఉన్న గదిలో శాంత పడుకొనేది అవతల గదిలో రాధ పడుకుంటూంది రెండు రోజులనుంచి రాత్రి నేను చేసే పని రాధకు తెలియకుండా ఉండా లని బాగా మత్తు నిద్ర పట్టడానికి మందు త్రాగించాను రాధకి అన్నపూర్ణకు తెలిసినా నా కేమీ భయం లేదు రేపే వాళ్ళ ప్రయాణం అ దేమనుకొన్నా నా కేమి అనుకుంటూ పన్నెండు గంటలు దాటిన దాకా నిద్రపోకుండా గడిపాను అన్నపూర్ణ పడుకొన్న హాలులోనుంచి శాంత గదిలోకి వెళ్ళాను శాంత గాఢనిద్రలో ఉంది రాధను చూశాను ఆమెకొరిగినే యెరుగకుండా నిద్రపోతోంది నా మందు పట్టిచ్చిం దని అనుకొన్నాను క్షీణంగా వెలుగుతున్న దీపం పెద్దదిగా చేశాను వెలుతురులో శాంత సర్వాంగసౌందర్యం త్రాగివేయాలని నా యూహ శాంతిమంచంమీద కూర్చొని తనివితీరా ఆమె ముఖం—చిరునవ్వు చిందులాడే ఆమెముఖం చూస్తున్నాను మెల్లగా ఆమెకపోలాలు చుంబించాను ఆమెకు మెలకువ వచ్చి తిరస్కరిస్తే యీ ఆనందం లభించ దనీ, ఆమెకు మెలకువ రానట్లుగా నా ఆనందం తీర్చుకొంటున్నాను ఇల్లా గరగంటసేపు గడిపాను యీసారి కొంచెం గట్టిగా ఆమె వదనాను అధరం ముద్దుపెట్టుకొన్నాను ఆమెకు మెలకువ తెప్పించా లని గట్టిగా ఆమె బుగ్గలూ, కంఠం స్పృశించాను ఒకసారి ఒత్తిగిలి పరుండి ఆమె కళ్ళు విప్పింది, లేచింది నన్ను చూచి పెద్దపులిలాగ గాండ్రుమంది ఒక్క తాపు తన్నింది నేను మంచంమీదనుంచి క్రింద పడ్డాను నాపురుషత్వం యీ అవమానం సహించలేకపోయింది ఆమె చెయ్యి పట్టుకోబోయాను ఆమె విదళించివేసింది 'ఏమి టే తుంటరిపని? పో, అవతలికి!' అని గద్దించింది నేను మాట్లాడక ఆమె చెయ్యి పట్టుకొన్నాను 'జాగ్రత్త! గౌరవంగా దయచెయ్యి ఇంతటి నీచుడవా! తెలవారనీ నీ యింట్లో ఒక్క నిముసం ఉండను త్రాచుపాముపుట్ట అని తెలియకవచ్చాపే పో!' అంటూ నన్ను గెంటివేసింది

నిజంగా నాకుకూడా ఉన్మాదం కలిగింది పట్టుదల హెచ్చింది మళ్ళీ చెయ్యిపట్టుకొన్నాను ఆమె గట్టిగా నా చెయ్యి కరిచింది నాకు కోపం ఆగక ఫెళ్ళున కొట్టాను ఆమె తన ఒళ్ళంతా గీరుకొంది బలవంతంగా నేను కౌగలించుకోబోతే అడ్డు పెట్టింది చివరికి ఎల్లాగయితేనేమి నేను పురుషుడిని ఆమె అబల కొంతసేపటికి ఆమె అలసిపోయింది నిట్టనిలువునా కూలిపోయింది నేను కృతకృత్యుడ య్యాను దీపం ఆర్పివేసి పోయి పడుకొన్నాను నా శరీరంఅంతా ఆమె కాట్లతో, రక్కులతో బాధగా ఉంది నా కేదో దిగ్భ్రమగా ఉంది హద్దుమీరి ప్రవర్తించానేమో అని భయం కలిగింది నే నంత పిశాచుడిని, రాక్షసుడిని అయిపోయా ననీ, ఫలితం బాగుండ దేమో అనీ క్షోభపడ్డాను నిద్ర లేదు.

అన్నపూర్ణ

నూరు రూపాయిలనోట్లు రెండూ నాముందు పారవేసి ఆయన వెళ్ళిపోయారు బజారుకు వెళ్ళినా రని అనుకొన్నాను సాయంకాలం నౌకరు వచ్చి యింటికి వెళ్ళిపోతున్నట్లు తనతో చెప్పారని చెప్పాడు ఆయన అసలే అనుమానం మనిషి తల్లీ - కొడుకు, అన్నా-చెల్లెలు, తండ్రీ-కూతురూ ఏకాంతంగా నివసించడానికి ఆయన ఆత్మ ఒప్పుకోదు నేటి కాలం యొక్క ప్రభావం అనీ, శుద్ధమైన మనస్సులు కూడా ఆయా సమయాలలో క్షుద్రమై పోతా యనీ ఆయన దృఢవిశ్వాసం జితేంద్రియత్వం యీ యుగంలోని మాట కాదని ఆయన అంటారు నామట్టుకు నావిషయంలో అంతే జరిగింది నాచేసిన ద్రోహం, ఆత్మవంచనా తల్చుకుంటూ ఉంటే ఏదో మూక వేదన, మర్మాంతిక వేదన కలుగుతోంది శరీరం నిప్పులమీద ఉన్నట్లు, వేలకొలది తేళ్ళొక్కసారిగా కుట్టినట్లు సహింపరాని బాధ కలుగుతోంది చిత్తదార్ఢ్యం అలవరుచుకోలేని నా వంటివాళ్ళ గతి ఇంతే పైకి మాటలలోనే మేము మా పవిత్రత వర్ణించుకోవలసివస్తుంది

నేనూ ఇక్కడినుంచి వెళ్ళిపోవా లనుకున్నా పడింది కాదు యీ రెండురోజులూ రెండు యుగాల్లుగా గడిపాను ఇతరులకోసం నా సుఖం పాడు చేసుకోవడ మంటే ఇప్పుడర్థమయింది మాఆయనమాటలు నా కిప్పుడు అర్థమయ్యాయి వారు ఇంటికి వెళ్ళిననాడే రాధ అక్క, బావా వచ్చారు ఆమె సౌజన్యతలో, రూపురేకల్లో రాధను మించింది నన్నెంతో ఆప్యాయంగా, చాలా కాలాన్నుంచి ఎరిగియున్న దానిలాగా ప్రేమవాత్సల్యాలతో మాట్లాడేది నా పిల్లల సంరక్షణ అంతా తనే చేసేది శాంతతో మాట్లాడుతూ ఉన్నంతసేపూ నా మనస్సు చల్లగా శాంతిగా ఉండేది రెండు రోజులలో తిరిగివస్తానని శాంతభర్త వెళ్ళిపొయ్యారు శాంతరాక నా కేదో నూత్నహర్షం కలిగించింది రాజారాంతో దూరంగా ఉండాలనీ, మా ఊరు వెళ్ళిపోవా లనీ ఎంతో ఆతురతగా ఉన్నా, రాధ ఇంట్లోకి రావడానికి వీల్లేకపోవడంచేత తప్పనిసరిగా మా ప్రయాణం ఆగిపోవలసి వచ్చింది ముళ్ళమీద ఉన్నట్లుగా ఉన్నాను రాజారాంనుంచి తప్పించుకోవడం పడదు గదా అనీ బాధపడ్డాను ఇంతలోనే శాంతిమొగుడు రావడంతో కొంచెం ధైర్యం కలిగింది యీ రెండురోజులూ రాజారాం నన్ను బాధించడానికి వీల్లేదు గదా, రెండురోజులయ్యాక రాధ ఇంట్లోకి వచ్చాక వెళ్ళిపోతాము గదా అనీ ధైర్యం చెప్పుకున్నాను మా ఆయన ఇక్కడ ఉండగా శాంత వచ్చియుంటే మేము వెళ్ళిపోయే ఉందుము

తెల్లవారితే రాధకు స్నానం యీ రాత్రికే మా ఆయన వస్తా నన్నారు కాని రాలేదు ఉదయం వస్తారనుకొన్నాను రాత్రి భోజనాలయ్యాయి అన్నీ చక్కబెట్టి, సర్దుకొని మంచంమీద పడినకే నిద్ర వచ్చింది రెండు గంటలు ఆ ప్రాంతంలో ఏదో మూలుగు వినిపించి లేచాను ఎక్కడనుంచా యిది అని పడుకొనే ఆలోచించాను శాంత పడుకొన్న గదిలోనుంచి అని స్థిరపరచుకొన్నాను ఏమిటా అని మెల్లగా వెళ్ళి దగ్గరగా వేసిన తలుపుల సందులోనుంచి చూశాను నా ప్రాణం నోటిలోకి వచ్చినట్లయింది రాజారాం శాంతను బలాత్కరిస్తూ ఉండడం, ఆమె ఏడుస్తూ ప్రతిఘటిస్తూఉండడం కళ్ళారా చూశాను, నమ్మలేకపోయాను శాంత ఎంత ఉత్తమురాలు! పైకి అంత విలాసవతిగా కనిపించే శాంతలో ఉన్న దివ్యత్వం, సాధ్వీత్వం నా కాశ్చర్యం కలిగించాయి రాజారాంను తిడుతూ, శపిస్తూ, ఏడుస్తూ ఆత్మసంరక్షణ చేసుకొంటోంది నేను వెళ్ళి సహాయపడుదా మనుకొన్నాను ఎదటపడితే రాజారాం ఉగ్రుడైన న్నేమి చేస్తాడో అని, తనకూ నాకూ ఉన్న సంబంధం బయటపెట్టి అగౌరవపరుస్తాడనీ భయం వేసింది వెళ్ళడానికి సాహసం కలగలేదు అల్లాగే చూస్తున్నాను రాజారాం ఎంత తుంటరి! కనిపించినదాన్ని బలాత్కరించడమే అతని పనా? ఇంత దుష్టుడనే మా ఆయన నే నిక్కడ ఉండడం సహించలేకపోయారు నాకు ఆయన మాట తల కెక్కలేదు రాజారాంకు తగినట్లు బుద్ధి చెప్పే ఆడది లేకపోవడంచేతనే యితని ఆటలు సాగుతున్నా యనీ, నేనే చూపించి యుండవలసింది—స్త్రీత్వం అంటే ఏమిటో ఎరుగని ఇటువంటి పసువులకనీ, నా కా శక్తి లేకపోయిందనీ నా దౌర్బల్యం తలుచుకొని సిగ్గుపడ్డాను. ఈ నీచుడికి శాంత బాగా బుద్ధి చెప్పుతోం దని గర్వించాను శాంతసాధ్వీత్వం చూడగానే, ఆమె చేస్తూన్న ప్రతిఘటన గాంచినంతనే నేను భ్రష్టురాల నయిపోయానగదా అని ఏడ్చాను ఆ భ్రష్టుడి కఠోరాఘాతాలికి, అబల సుకుమారి చాలలేకపోయింది, ఓడిపోయింది నిలువునా లనే మీద కూలిపోయింది నేను పురుషుడిని నా కక్కే మున్న దనే విజయగర్వంతో ఆ రాక్షసుడు తిరిగి

(18 వ పేజీ చూడుడు)

నెరసిన వెంట్రుకల ఔషదము

రంగుపూయనక్కరలేదు ఆయుర్వేదచికిత్స తెల్లనిరంగును మార్చి శాశ్వతముగా వెంట్రుకలకు నలుపునిచ్చును గుణం కానిచో డబ్బు వాపసుచేయబడును తెలుపు కొంచెమైయుండిన రూ 2-8-0 మధ్యరకమై యుండిన రూ 3-8-0 పూర్తిగాయుండిన రూ 5-0-0

గమనింపు — ఇది మెదడుకు కంటికి మంచి పోషణ విచ్చు ఔషధము.

Dinrakshak Aushadhalaya,

No 214 P O. Rajdhanavar (Hazaribagh)

మామిడిఅంట్లు, చీడపురుగులు

శ్రీ పెనుమాత్స శేషగిరిరావు

వ్యాపారరీత్యా మన ప్రాంతాలలో ముఖ్యమైన మామిడి అంట్లు ఆయా పరిసరాలకు వ్యవసాయమునకు పనికి వచ్చును.

ఉత్తర సర్కారులలో చిన్న స్వర్ణరేఖ-దత్త మండలాలు ఉత్తరసర్కారులలో బంగనపల్లి తయారౌచున్నవి చిన్నరసం మరి ఇతర రసాలు ఉత్తర సర్కారు లంతా విరివిగా పెంపొందించ బడుచున్నది మద్రాసురాష్ట్రమంతా గూడా బంగళూరా నీలం, వక్క మదరాసు పరిసరాలల్లో రుమని తయారౌతున్నవి సేలం, కోయంబత్తూరులలో ఖాదర్, పీటర్; చిత్తూరు, ఆర్కాటు (ఉత్తర) లలో వల్గోవా, పశ్చిమ తీరంలో ముందప్ప మొదలైనవి సేద్యంపబడుచున్నవి

హిమాంపసంద్, జెహాంగీరు, హిమాయుద్దీన్ మొదలైన పరువుపండు వ్యాపారానికి పనికి రావు కేవలము రకమునకు తయారుచేయబడును

జెహాంగీరు, హిమాయుద్దీన్ అమ్మిన ఎడల మంచి ధరలే వచ్చును కాని ఒక్కొక్కసారి ఫలితమునకు రావు బంగళూరా నీలం అన్ని పళ్లను మించిన రకం ఏలనన, అది తప్పక ఫలితమునకు వచ్చి మంచిరంగు కలదై తయారగును ఎంతకాలమైనను నిలువ యుండును వత్తిడి తగిలినప్పటికీ త్వరగా చెడిపోవు కాని వీనినే మామిడి మిడత ఆకర్షించును ఆకర్షించి పండు ఒకభాగమును పూర్తిగా చెడగొట్టును

బాగా పెరగనివీ, వ్యాపారమునకు పనికి రానివీ, అనగా రకమునకు తయారుచేయువవి వ్యాపారమునకై పండించుతోటలలో వేయరాదు

ఒకే రకము విరివిగా పెంచరాదు ఒకేరకము వేయుటవలన పంట కోత సమయమందు చాల కష్టము అన్ని ఫలములూ పండునది ఒకసారే గనక, కోయుటలో ఆలస్యమైనయడల కొన్ని చెడిపోవును వివిధరకములు పాతవలెను

విత్తనమునకై అంట్లు మంచివి దొరకుట అతి దుర్లభము ప్రస్తుతము వ్యవసాయశాఖవారు కోడూరు, తాలిపరంబలోను ఏర్పరచిన చోట్లకు ముందుగా వ్రాసి వలసిన అంట్లు తెప్పించుకో వలెను

ఇవి వ్రాసి తెప్పించుకొనటలోనూ కొన్ని ముఖ్య గమనికలు గలవు వాని ననుసరించినయడల మంచి పంటలు గలిగి లాభదాయకము అగును

(అ) అమ్మువానివద్దనుండి గ్యారంటీపత్రమును ఇచ్చినవి ఫలవంతమగునని తీసికొనవలెను

(ఆ) అంటుకట్టుటకు కోసినచోటునుండి, ప్రకాండమువరకును సమానమైన లావు వున్నదో లేదో పరీక్షించవలెను వాని కలయిక ఆరోగ్యకరమై, బలమైనదై, ఏచుక్కలు లేకుండ వుండవలెను

(ఇ) అంటుగాని, కలియిక సంధిగాని తొమ్మిదినుండి పదునెనిమిది అంగుళముల లోపల భూమిపైన వుండవలెను

(ఈ) అంటుకొనెడి సమయమునకు ఒక నెల ముందుగా అసలు చెట్టునుండి అంట్లు వేరు చేయబడవలెను

మొక్కలు ఆరోగ్యకరమై గుబురుగా పెరుగు చుండవలెను నవత్వము శోభిల్లవలెను మొక్కల ఆరోగ్యమును, వాని కే పురుగూ పట్టకుండ కాపాడు చుండవలెను

ఈ మొక్కలకు అనేకరకములైన పురుగులు పట్టును

(క) మామిడి మిడుతలు ఇవి చెట్లు మామిడి పూత పెట్టుటతోడనే వానిని చెడగొట్టి కాయకుండా చేయును దీని నివారణార్థం చేపనూనె గాని, సబ్బునీళ్లనుగాని చల్లవలెను

(ఖ) మామిడిపండు ఈగ పండ్లు నవనవలాడు సమయమున ఈ పురుగులను ఆకర్షించును ఈ ఈగలు ఆ పండ్ల తొడిమలలో గుడ్లుపెట్టి నివాస మేర్పరచుకొనును

ఈ గుడ్లవలన పండుఅంతయు చెడిపోవును వీనిని నాశనము చేయుటకు ఆ పండు నంతవరకు తుంచివేయుటయే మంచిపని లేక విషసంబంధమైన వస్తువులతో క్రిమి కీటకాదుల హతమార్చవలెను

(గ) మామిడిచెట్లు తొలిచెడి పురుగు చెట్ల లోనికి ప్రవేశించి చెట్లను తొలిచి నాశనము చేయును చెట్ల ప్రాణానికి ఇది చెదలవంటిది ఎక్కడ ఇది కనిపించిన అంతవరకు చెట్టుభాగం చెక్కివేసి తారు ఫూయవలెను తక్కిన పురుగులనుగాని, గుడ్లనుగాని క్లోరోఫారంతో ముత్తెక్కించి లోలోపలనే హతమార్చవలెను లేని యెడల ఇది చెట్టున కెంతో హానికరం

ఈ విధముగా పురుగులను, చీడను, నివారణమొనర్చి పండ్లు పక్షులనోట పడకుండా ఫలితమునకు వచ్చునటుల చేయవలెను రకరకములు పండించుటయే అవసరమైనపని - లాభదాయకం

స్త్రీ హృదయం

([illegible]-వ పేజీ తరువాయి)

వస్తూ ఉంటే ఏమీ ఎరుగనట్లు గబగబా పోయి పడుకొన్నాను

శాంతవద్దకు వెళ్లాలని ఆరాటపడ్డాను ఆ పిశాచం ఇంకా నిద్రించడం లేదని అనుకొని ఓ గంటదాకా అల్లాగే కదలకుండా పడుకొన్నాను. రాజారాం నాకు రాక్షసుడిలాగ, దెయ్యంలాగ కనిపించాడు హేయపదార్థంలాగ నీచాతినీచంగా అసహ్యంగా తోచాడు హృదయంలో తుఫాను చల్లారడం లేదు వీధిగుమ్మం తెరచి రాధగదిదగ్గరకు వెళ్లి పిలిచాను వందసార్లు పిలిచినా లేవలేదు చివరకు లేచింది శాంతను లేపమన్నాను ఆమె శాంతగుమ్మందగ్గరకు వెళ్లి ఎన్నోసార్లు పిలిచింది ఆమె కూడా మొద్దునిద్రలోనే ఉంది నాకేదో పెద్ద భయంగా ఉంది రాధ "అక్కయ్యా, ఎంతపిలిచినా శాంతక్క లేవడంలేదు ఎంచేతనో గాని నువ్వు అల్లా వచ్చి లేపమంది నేనుకూడా శాంతను పిలుస్తూ అటు కేసి వెడుతున్నాను రాజారాం కూడ లేచి నాతో వచ్చాడు శాంతగదిలో దీపం లేదు అంతా చీకటిగా ఉంది హాలులో ఉన్న లాంతరు పట్టుకొని పరుగెత్తాను ఆ దృశ్యం చూచేసరికి నా ప్రాణం ఎగిరిపోయింది ఆమె వళ్లంతా గాయాలతో నిండిఉంది అస్తవ్యస్తంగా, రక్తం డాగులతో గుడ్డలు భయంకరంగా ఉన్నాయి రాధ ఏడ్పు మొదలు పెట్టింది నాకు నోరు పెగలే లేదు ప్రాన్పడి చూస్తున్నాను రాజారాం ఆమెనాడి పరీక్షిస్తున్నాడు రాధను ఊరుకోమన్నాడు గుండెలు పరీక్షించాడు నాడి మళ్లీ చూశాడు పెదవి విరిచాడు 'శాంత చనిపోయిం' దన్నాడు

"ఏమండీ! రాత్రి పడుకొనేవేళకు ఏమీ రోగం లేదే! ఆనందంగా ఉందే! ఇదెలా సంభవించింది?" అంది రాధ ఏడ్పు మొగంతో

"ఏమోగాని ఆత్మహత్య చేసుకొన్నట్లుగా ఉంది" అన్నాడు తప్పతప్పగా రాజు

"ఆత్మహత్యా! అంత అగత్యం ఏమి వచ్చింది?" అంది రాధ

అచ్చే, అల్లా జరగదని, యీ విషయం తరువాత విమర్శించుకొందామని, ఏడువవద్దని, నల్గురికీ తెలియకుండా దహనం చేయించాలి అనీ, ఆత్మహత్యే అని తెలిస్తే మనం చిక్కుల్లో పడిపోతామనీ భార్యను నోరెత్తకుండా చేశాడు వెంటనే గాయాలు కడిగివేసి ఆ దుస్తులు విప్పి మంచి దుస్తులు కట్టాడామెకు నా సహాయంతో ఆమె కట్టుకొన్న దుస్తులు తగలబెట్టివచ్చాడు మామూలుగా నిద్రపోతూఉన్నట్లుగా మంచం మీద పడుకోబెట్టారు

"రాత్రి విపరీతంగా శూలనొప్పిచేత బాధపడి చనిపోయిందని చెప్పాలి రే పందరితోనూ" అన్నాడు రాజారాం

"అయితే, అసలు కారణం మీ కేమయినా తెలిసిందా? ఊహించగల్గారా" అంది రాధ

"ఏమీ అర్థం అవడంలేదు కావలసే చేసుకొందేమో, అన్నాడు రాజు"

"అయితే, వళ్లంతా ఆ గాయాలు ఎందుకు వచ్చాయో" అంటూ ఇంకేదో రాధ అనబోతూంటే రాజారాం నోరుముయ్యి అన్నట్లు తీవ్రంగా చూచాడామెకేసి

"పడుకోబోయేటప్పుడు ఎన్నో కబురులు చెప్పింది తెల్లవారేసరికి తన మొగుడు వచ్చి వేస్తారంది యీ రెండు రోజుల్లో ఎంత చిక్కిపోతారో కదా అని విచారించింది అంత ఆరోగ్యంగా ఉన్నది ఎంతలో ఇల్లా చచ్చిపోవడం ఆశ్చర్యంగా ఉందని" రాధ అంటూంటే, రాజారాం "అయితే నీ గొడవ నీదేనా, ఊరుకొంటావా, లేకపోతే శాంతచావుతోపాటు మన అందరి చావులూ కోరుతున్నావా! గోడలకి చెవులుంటాయే" అని శవం ఇంటినుంచి బయటకు పోవడానికి ప్రయత్నం చెయ్యడంకోసం బయటకు వీధిలోకి వెళ్లిపోయాడు ఎంతనటన, ఏమీ ఎరుగనట్లుగా ఎంత నటిస్తున్నాడు! నిండుజీవం పుచ్చుకొన్నాడే యీ ఘాతకుడు అనుకొన్నాను యథార్థం అంతా రాధతో చెప్పివేయాలని తలిచాను దానివల్ల నా కేమి ఆపత్తులు వచ్చి పడతాయో అని చెప్పలేదు ఆ తల్లి మానసంరక్షణకోసం ఎంతసులువుగా అసువులర్పించింది! ఎంత పవిత్రురాలు గదా అనుకొని భక్తిశ్రద్ధతో ఆమెకు మనస్సులోనే ప్రణమిల్లాను ఇటువంటి సాధ్వులుండబట్టే ఇంకా ప్రొద్దు పొడుస్తున్నదని ఎంచాను నా హృదయంలోని సంగతి రాధకు చెప్పలేకపోయినాను ఎందుకీ బెడద తెల్లవారితే నాభర్త వస్తారు రాకపోయినా నేనే వెళ్లిపోతాను. ఈ పులిగుహలో ఇంకో నిముసంకూడ ఉండను, ఉండలేనని అనుకొన్నాను

వాళ్లూ వీళ్లూ ప్రోగయ్యారు. శవాన్ని తీసుకుపోవడానికి ప్రయత్నం చేస్తున్నారు.

ఇంతలోనే పోస్టు బంట్రోతు నాకో రిజిష్టరీ ఉత్తరం ఇచ్చి నాచేత సంతకం చేయించుకొని వెళ్ళిపోయాడు నాకు ఉత్తరం ఏమిటా అని చూస్తే నాభర్తే వ్రాసినట్లు కనిపించింది ఉత్తరం చూడగానే ఒడలు కంపించింది ఏదో పెద్ద మంట హృదయంలో ప్రజ్వరిల్లింది వణకుతూ ఉన్న చేతులతో కవరు చింపాను ఇల్లా వ్రాసి ఉంది

"ప్రియమైన అన్నపూర్ణకు,

నా యీ లేఖ నీకు తాత్కాలికంగా విచారం కలగజేసినా, చివరికి నీకు పరిపూర్ణసుఖం చేకూర్చగలదని నా యూహ

పెండ్లి అయి 10, 12 సంవత్సరాలయింది అదాది నేను నీ కేమీ సుఖం ఆనందం కూర్చలేకపోయాను కోరినవన్ని వస్తువులు, బట్టలూ సమకూర్చలేకపోయాను కారణం? నా దారిద్ర్యం నువ్వు పల్లెత్తుమాట అనకుండా సహించుకుంటూ వచ్చావు అవి లేవు, ఇవి లేవని మనస్సులో బాధపడి నాపైకినా దగ్గర ఎప్పుడూ అనలేదుగాని నీహృదయంలో యీ విషయంలో నీ కెంతవిచారం, నైరాశ్యం నిండి ఉన్నాయో నేను గ్రహించుకోగలిగాను

ఇటువంటి అసమర్థుడైన భర్తను స్త్రీ ఎందుకు త్రికరణాలా ప్రేమించాలి? ప్రేమిస్తూ ఉన్నట్లు పైకి నటించడంకూడా కొందరు స్త్రీలు కలవాటు నీ వటువంటిదానివి అదీగాక నే నెప్పుడూ నిన్ను అనుమానదృష్టితో చూస్తూఉంటానని, నీ స్వేచ్ఛకూ, సంతోషానికీ ఆటంకం కలుగజేస్తూ ఉంటాననీ నీ వనుకుంటూ వుంటావు నాభార్య ఆదర్శస్త్రీ కావాలని నావాంఛ ఇదే నీకు చెప్పేవాడని నీ కర్థం కాకపోవడంచేత నామాటలు, నా చేతలూ నీకు బాగా ఉండేవి ఎంత ప్రేమగల ఆడదైనా తనకళంకం భర్తతో చెప్పడానికి సాహసిస్తుందా? పురుషుడిలాగ స్త్రీ చెప్పివేయడానికి సమాజం ఆమెకు హక్కు ఇచ్చియుండలేదు భర్త చూస్తూ ఉండగా గానీ, చూడని వేళలలో గానీ చేసిన తప్పులు తల్లిదండ్రితో చెప్పగలుగుతుంది గాని భర్తతో చెప్పలేదు ఇది నేను బాగా ఎరుగుదును నీవు నాదగ్గర నిష్కళంకంగా ప్రవర్తిస్తున్నా, నన్ను ద్రోహం చేయాలని ఎప్పుడూ తలచకపోయినా, నీమనస్సెంత మెత్తనిదో, ధూర్తుడెవ్వడైనా నీ చెయ్యి పట్టుకుంటే అల్లరిఅయిపోతుందనే భయంతో నీ కిష్టం లేకపోయినా అతడికి లోబడిపోయే స్వభావం గలదానవని నే నెరుగుదును నీవు నిజంగా పట్టి అమాయకురాలవు నాదృష్టిలో ఇంతకు మించి ముందుకు వెళ్లే స్త్రీ కావాలి అంటే అటువంటి సమయాల్లో ప్రాణత్యాగం చేసియైనా మానసంరక్షణ చేసుకొనే స్త్రీ కావాలి ఆ శక్తి నీలో లేదని గ్రహించాను అంత ఉత్తమురాలే నా భార్య అయితే ఆమె కాళ్లు కడిగి నెత్తిపై చల్లుకుంటాను దేవిగా భావించి పూజిస్తాను కాళ్లునొక్కుతాను ఉపచారాలు చేస్తాను నీ వటువంటిదానివే అనుకుంటూ, మళ్లీ అనుమానిస్తూ ఇల్లా బాధపడ్డాను మొన్న సినీమాకని వెళ్లి టిక్కెట్టు దొరకక తిరిగి వచ్చినప్పుడు కిటికీలోనుంచి నీ కౌగిటిలో నున్న ఇంకో పురుషుని చూచాను దీపంవెలుతురులో కళ్లారా స్పష్టంగా చూచాను రాజారాం మాట త్రోసివేయలేని తేలికమనస్సుగలదానవని భావించాను అన్నీ ఎరిగియే అటువంటి పరిస్థితిలో నిన్నక్కడ ఎందుకుండనిచ్చానా అని నా పారపాటు తెలిసికొని ఏడ్చాను అయినా నీ శీలం గట్టిదని నీమాటలవల్ల నమ్మాను నే నక్కడకు వస్తూఉన్నప్పుడు నీ వంత వెలవెలపోతూ, నిరుత్సాహంగా ఉండడానికి కారణం గ్రహించాను ఎన్నిసార్లు నిన్ను ఇంటికి తీసుకొని వచ్చివేద్దామన్నా ఆయా పరిస్థితులు ఆటంకపరిచాయి నీ ఆచరణ, నీ భావం అర్థమయ్యాయి

నా నఖశిఖపర్యంతం సమ్మెటపోటులతో కమిలి పోయినట్లుగా ఉంది నామనస్సు కుంపటిలో పెట్టినట్లుగా ఉంది ఎన్నాళ్లని యీ బిగ్గాడితో నీకు బాధ! నీకూ నాకూ శాంతి నిచ్చే తరణోపాయం కనిపెట్టాను నేను నిన్ను ని విధాలా, ఏవిధంగానూ సుఖపెట్టలేను పైగా ఇంకో విధంగా నీ వానందిస్తూ ఉంటే చూచి సహించలేని అధమాధముడిని నేను త్రికరణాలా నీసుఖం, ఆనందం కోరుతున్నాను నీవు హాయిగా, ఉంటే చాలు నీకు నా యీమాటలు పోటులు, అనుమానహింసలూ లేకుండా నీమార్గం నిష్కంటకం చేస్తున్నాను నే నాత్మహత్య చేసుకొంటున్నాను

నాకోసం విచారించకు. లోకంకోసం ఏకొంత విచారం తప్పదు తరువాత నీసుఖం, యిష్టం, నీ ఆనందం, నీ స్వేచ్ఛ!

నా ఆత్మహత్యలో ఎవరికీ సంబంధం లేదనీ నేను కావలసే చేసుకున్నాననీ, ఎవరినీ బాధించనవసరం లేదనీ సర్కారుకు తెలియపరుచుకొన్నాను ఆతరువునుంచి నీ కేమీ భయం లేదు, సెలవు నే నీ పదేళ్లలో నీ కిచ్చిన శ్రమలకు, చేసిన తప్పులకు క్షమించు

రత్నంలాగ, దేవిలాగ నిన్ను భావించు (బహుశా ఇది నీ కందకపోవచ్చు)

నీభర్త
నారాయణరావు

పూర్తిగా చదివేసరికి మూర్ఛ వచ్చింది రెండ్రోజులనుంచి పడే బాధ, నిన్నరాత్రి కళ్ళారా చూచిన ఘోరహత్యాకాండతో దహించుకుపోతున్న హృదయంలో ఈ ఉత్తరం చదివేసరికి, అబ్బా! చెప్పలేను!

అక్కడే ప్రాన్పడి కూర్చుండిపోయాను కొంచెం తెలివి వచ్చింది చూచాను శాంతశవం బయలుదేరడానికి సిద్ధంగా ఉంది.

శాంత మొగుడు విశ్వనాథంగారు తున్నారు (సమ

నారసింహలేహ్యము

బంగారు చేర్చబడినది మేహము నిక్కాక, వీర్యనష్టము, శుక్లనష్టమును హరించి బలమును కాంతిని వీర్యవృద్ధిని కలిగించు వరప్రసాదము—

20 తు॥ డబ్బి రు 3-4-0 పోస్టేజి 1[illegible]

పి. సి. ఏ. కంపెని పెరిదేపి-నెల్లూరు జిల్లా

బ్రాంచి 7 సీనువెంకట వీధి, మద్రాసు.